సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 16 | సంచిక: 248
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | ఆదివారం 07 సెప్టెంబర్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## ట్రంప్ భావాలను అభినందిస్తున్నా..



- వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉంటాం
- భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకునే కలయిక
- ట్రంప్ వ్యాఖ్యలపై నరేంద్ర మోడీ స్పందన
- ఐరాస సమావేశాలకు ప్రధాని మోదీ దూరం!
- ఫ్రాన్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్
- ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్6(సాక్ష్యం): నరేంద్ర మోడీ, డొనాల్డ్ ట్రంప్ నిన్నటి మొన్నటి ప్రాణ స్నేహితుల్లా మెలిగారు. ఇపుడు శత్రువుల్లా కలబడుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్.. మోడీని గొప్ప ప్రధాని అంటూ పొగడటంతో దానికి మోడీ స్పందించారు. ముఖ్యంగా భారత్–అమెరికా బంధం చాలా సానుకూలమైందన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉంటామని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అంతేకాదు మిగతా 3 లో..

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

**జీఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ**
**ధరలు దిగివచ్చి.. సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి**

న్యూఢిల్లీ, సెప్టెంబర్6(సాక్ష్యం): జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక 2 లో

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడం కష్టం

- ఆపడం చాలా సులువు అనుకున్నా..
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్6(సాక్ష్యం): ఎప్పుడూ తన మాటే వేదమని చెప్పే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి తన ఓటమిని అంగీకరించారు. రష్యా–'ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడం చాలా సులువు అనుకున్నానని, కానీ అది అత్యంత క్లిష్టమైన 2 లో

## కెనడా నుంచే ఖలిస్థాన్ గ్రూపులకు నిధులు

**కెనడా ఆర్థిక శాఖ నివేదికలో వెల్లడి**

న్యూఢిల్లీ, సెప్టెంబర్6(సాక్ష్యం): ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థలకు తమ దేశంలోనే నిధులు అందుతున్నాయనే విషయాన్ని కెనడా తొలిసారి అంగీకరించింది. అవి తమ భూభాగం నుంచే 2 లో

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

**యాదాద్రి సహా ప్రధాన ఆలయాల మూసివేత**

యాదగిరిగుట్ట, సెప్టెంబర్6(సాక్ష్యం): ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా యాదగిరి లక్ష్మీనరసింహా స్వామి ప్రధాన, ఉప, అనుబంధ ఆలయాలను మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్లు– అధికారులు తెలిపారు. నిత్య కైంకర్యాలు, నివేదన ముగించి ఆలయాన్ని మూసివేయనున్నారు. 2 లో



# ఆద్యంతం కనులవిందుగా శోభాయాత్ర

## కన్నుల పండువగా వినాయ నిమజ్జన ఘట్టం

- శోభాయమానంగా గణేశ్ నిమజ్జనోత్సవం
- ట్యాంక్‌బండ్ పరిసరాల్లో పండగశోభ
- మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జనం పూర్తి
- 35లక్షలకు బాలాపూర్ గణేశ్ లడ్డూ
- ప్రశాంతంగా సాగిన నిమజ్జోత్సవాలు
- గంగ ఒడికి చేరిన బాలాపూర్ గణేశుడు
- రిచ్‌మండ్ విల్లాల్లో అద్భుతం
- రూ.2.32 కోట్లు పలికిన గణేశ్ లడ్డూ ధర
- రాష్ట్రవ్యాప్తంగా నిమజ్జనాలు
- ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనంతో ముగిసిన తొలిఘట్టం
- ఉదయం వరకు నిమజ్జనాలు సాగుతాయన్న డీజీపీ

హైదరాబాద్, సెప్టెంబర్6(సాక్ష్యం): వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన పక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. మిగతా 2 లో..



**అశేష భక్తుల పూజలందుకున్న బడా గణేశుడి నిమజ్జనం, ఘనంగా పూర్తైంది. శోభాయాత్ర ఆద్యంతం కనులవిందుగా సాగింది. ఖైరతాబాద్ గుండా లక్డీ కపూల్ , టెలిఫోన్ భవన్, సెక్రటేరియేట్ మీదుగా మహా గణపతి ట్యాంక్ బండ్ కు చేరుకునే క్రమంలో మహాగణపతికి అడుగడుగునా భక్తులు నీరాజనం పలికారు. భారీ విఘ్నాధిపతిని హుస్సేన్‌సాగర్‌లో నిజ్జమనం చేయడంతో మహాఘట్టం సంపూర్ణమైంది.**

## నిమజ్జనోత్సవాల్లో సీఎం రేవంత్

- ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన సీఎం
- భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు



హైదరాబాద్, సెప్టెంబర్6(సాక్ష్యం): హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి భక్తులకు అభివాదం చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులతో కలిసి నినాదాలు చేశారు. క్రేన్ నెం. 4వద్ద నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని మిగతా 3 లో..

# 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టు

## భూటాన్‌లో రూ. 6 వేల కోట్ల పెట్టుబడులు


### అదానీ పవర్ సంస్థ కీలక ఒప్పందం



న్యూఢిల్లీ, సెప్టెంబర్6(సాక్ష్యం): అదానీ పవర్, యుటిలిటీ డ్రక్ గ్రీన్ పవర్ కంపెనీలు కలిసి సంయుక్తంగా భూటాన్‌లో 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు శనివారం కీలకమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ రెండు కంపెనీలు సుమారు రూ. 6 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం అదానీ పవర్, డ్రక్ గ్రీన్ పవర్ కార్ప్ మిగతా 3 లో..

# ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ'

## ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్



- ఉత్తమ నటిగా రష్మిక మందన
- అట్టహాసంగా సైమా అవార్డుల వేడుక
- తెలుగులో 'పుష్ప2' నాలుగు అవార్డులు




న్యూఢిల్లీ, సెప్టెంబర్6(సాక్ష్యం): 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' 2025 (సైమా) వేడుక దుబాయ్ వేదికగా ఘనంగా జరుగుతోంది. మొదటి రోజు కన్నడ, తెలుగు చిత్రాల్లో తమ నటనతో ఆకట్టుకున్న నటీనటులు, చిత్ర బృందాలు పురస్కారాలు అందుకున్నారు. గతేడాది విడుదలైన చిత్రాలతో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, చిత్ర యూనిట్లకు అవార్డులు అందజేశారు. సైన్స్ ఫిక్షన్ మూవీగా వచ్చిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఇక, 13వ 'సైమా' వేడుకల్లో తెలుగులో అత్యధికంగా 'పుష్ప2' నాలుగు అవార్డులు గెలుచుకుంది. బెస్ట్ యాక్టర్‌గా అల్లు అర్జున్, ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, ఉత్తమ నటిగా రష్మిక మందన్న, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్‌గా దేవిశ్రీ ప్రసాద్ నిలిచారు. అలాగే బెస్ట్ విలన్‌గా 'కల్కి' చిత్రానికి గాను కమల్ హాసన్ నిలిస్తే.. ఉత్తమ గేయ రచయితగా మిగతా 3 లో..

## డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు


- నిషేధిత మాదక ద్రవ్యాల తయారీ
- భారీ స్థాయిలో పట్టివేత.. సీజ్
- సుమారు రూ.30 వేల కోట్ల డ్రగ్స్
- కుత్బుల్లాపూర్‌లో గుట్టుగా నిర్వహణ

హైదరాబాద్, సెప్టెంబర్6(సాక్ష్యం): తెలంగాణ వ్యాప్తంగా గణేశ్ శోభాయాత్రలు, వినాయక నిమజ్జనాల వేడుకలు జరుపుకుంటుంటే రాష్ట్రం మొత్తం ఉలిక్కిపడే ఘటన చోటుచేసుకుంది. మేడ్చల్ జిల్లాలో భారీ స్థాయిలో నిషేధిత మాదక ద్రవ్యాల తయారీ జరుగుతున్నట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. కుత్బుల్లాపూర్‌లో ఉన్న ఒక ఫ్యాక్టరీపై మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ పోలీసులు దాడులు నిర్వహించి ఏకంగా 32,000 లీటర్ల మిథైలెనెడియాక్సీ మెథాంఫెటమైన్ ముడిసరకును స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫ్యాక్టరీలో మత్తు పదార్థాలు తయారీ చేస్తున్న 13 మంది నిందితులను అరెస్ట్ చేశారు. కుత్బుల్లాపూర్ లోని ఫ్యాక్టరీలో తయారైన డ్రగ్స్‌ను దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు మిగతా 3 లో..



# తన ప్రస్థానం తెరిచిన పుస్తకం

- 25 ఏళ్లుగా నేనేంతో ప్రజలకు తెలుసు
- నాపై వ్యాఖ్యలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నా
- కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి
- అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది
- కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి..
- రాష్ట్రాన్ని ద్రోహుల నుంచి కాపాడుకోవాలి
- ప్రస్తుతం ఏ శాఖలో చూసినా అవినీతి మయం
- కాళేశ్వరంపై లక్ష కోట్లు పోయాయని దుష్ప్రచారం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు



హైదరాబాద్, సెప్టెంబర్6(సాక్ష్యం): తనపై కల్వకుంట్ల కవిత చేసిన సంచలన ఆరోపణలపై మాజీ మంత్రి హరీష్ రావు పరోక్షంగా స్పందించారు. బీఆర్ఎస్‌కు సుప్రీం కేసీఆర్ అని.. ఎవరి విషయంలో అయినా నిర్ణయం పార్టీదేనని స్పష్టం చేశారు. కలిసిగట్టుగా పనిచేయడం.. ప్రజలకు సేవ చేయడమే కేసీఆర్ తమకు నేర్పించారని చెప్పారు. లండన్‌లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న హరీష్ రావు.. ఎన్ఆర్ఐ యూకే బీఆర్ఎస్ మిగతా 3 లో..

## ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ సుదీర్ఘ చర్చలు

### కేటీఆర్, హరీష్‌రావులతో మంతనాలు

గజ్వేల్, సెప్టెంబర్6(సాక్ష్యం): భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ– అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు–చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, మిగతా 3 లో..

## ఓటరు జాబితాలో సమగ్ర సవరణపై ఈసీ కసరత్తు!

### బిహార్ తరహా దేశవ్యాప్త అమలుకు సంసిద్ధత

### సెప్టెంబర్ 10న ఎన్నికల సంఘం కీలక భేటీ!

న్యూఢిల్లీ, సెప్టెంబర్6(సాక్ష్యం): బిహార్‌లో ఇటీవల ఓటరు జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిన ఎన్నికల సంఘం, ఇప్పుడు దేశవ్యాప్తంగా చేపట్టాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రతినిధులతో దేశవ్యాప్త అమలుకు సంబంధించిన సంసిద్ధతపై చర్చించనుంది. ఈ మేరకు ఎన్నికల అధికారులు శనివారం తెలిపారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులు వచ్చే వారం రాష్ట్ర ప్రతినిధులతో మిగతా 3 లో..


# సంపాదకీయం

## ట్రంప్‌కు పట్టిన దెయ్యం దిగివచ్చేలా చేయాలి !

ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇది బాగా సరిపోతుంది. టారిఫ్‌లు పెంచి ప్రపంచాన్ని లొంగదీసుకుందామనుకున్న ట్రంప్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బలు తాకుతున్నాయి. ఎంతగా అంటే అమెరికాను ధిక్కరించేంతగా. తొలుత చైనా గట్టిగానే ఎదిరించింది. ఇప్పుడు భారత్ కూడా మాట్లాడకుండా చెవి మెలిపెట్టింది. నీ లెక్కేంత అన్న తీరులో భారత్ చర్యలు ఉంటున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలును అడ్డం పెట్టుకుని టారిఫ్‌లు విధించడం ద్వారా ఇప్పుడు అమెరికా ఏకాకి అయ్యింది. షాంఘై సదస్సు తరవాత ట్రంప్‌లో అసహనం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. భారత్, చైనా,రష్యాలు ఏకమయ్యాయని, భారత్‌ను దూరం చేసుకున్నానని వలపోస్తున్నాడు. ఆ వలపోత ఏదో ముందే ఉండాలి. బెదరించి టారిఫ్‌లు విధిస్తే భారత్ లొంగుతుందని అనుకున్నాడు. అందుకే భారత్ మాట్లాడకుండా సమాధానం ఇస్తోంది. రష్యానుంచి బరాబర్ ఆయిల్ కొనుగోలు చేస్తామని తేల్చింది. కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్, నిర్మలా సీతారామన్‌లు కూడా రష్యా చమురు కొనుగోళ్లను సమర్థించారు. అలాగే అమెరికా బెదిరింపు లకు తలొగ్గేది లేదని తేల్చారు. ఈ క్రమంలో ట్రంప్ నిర్వేదంలో ఉన్నాడు. తాను అనుకున్న దానికన్నా భారత్ భిన్నంగా ఉందన్న విషయం ఇప్పుడిప్పుడే అవగతం అవుతోంది. నిజానికి భారత్ తలచుకుంటే అమెరికా దెబ్బతినడం ఖాయం. అక్కడ ఉన్న టెక్కీలు భారత్‌కు తిరిగివస్తే నష్టపోయేది అమెరికాయే. మరో విషయం ఏమంటే మొన్నటి ఎన్నికల్లో ఎన్నారైలు అంతా గంపగుత్తగా ట్రంప్‌కు ఓటేశారు. ఈ కృతజ్ఞత కూడా ట్రంప్‌కు లేకుండా పోయింది. అక్కడున్న మేథావులంతా భారతీయులే అని కూడా ట్రంప్ గుర్తించ కుండా టెక్కీలపై ఆంక్షలు విధిస్తున్నాడు. ఈ విషయం గుర్తించకుండా ట్రంప్ కర్రపెత్తనం చేయబోయారు. ప్రస్తుతం క్లిష్టమైన సమయం నడుస్తున్నది.ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అచ్చోసిన ఆంబోతులా టారిఫ్ దురాక్రమణ చేపట్టాడు. ఇలాంటి నేపథ్యంలో తియాన్‌జిన్ సమావేశం ట్రంప్ దృష్టిని ఆకర్షించింది. ఇదో రకంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా జరిగిందా అన్న రీతిలో మూడు ప్రధాన దేశాలు ఐక్యతను చాటాయి. ట్రంప్ టారిఫ్‌లపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా విరుచుకు పడ్డారు. ఇది ఏకపక్షమని అన్నారు. చైనా, భారత్ లాంటి దేశాలను దూరం చేసుకోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమెరికా నాయకత్వం ప్రపంచ వ్యవస్థకు మరింత వేగవంతమైన తక్షణ ప్రతిస్పందన కావాలనే హడావుడి చేస్తోంది. షాంఘై సదస్సు ఏం సాధించిందన్న దానికి ట్రంప్ అంతర్మథనం అద్దం పడుతుంది. ఈ మార్పు నిస్సందేహంగా ఒక బహుళ ధృవ ప్రపంచం అవసరాన్ని తెరపైకి తీసుకుని వచ్చింది. తియాన్‌జిన్ రేవు పట్టణం షాంఘై సహకార సమితి శిఖరాగ్ర సమావేశానికి ఘనంగా ఆతిథ్యమిచ్చింది. ఎస్.సి.వో తన పరిధిని విస్తరించుకుని ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంబంధాలు, ఇంధన రంగాలను కూడా చేర్చుకుంది. 21వ శతాబ్ది సవాళ్లనూ అవకాశాలను ఎస్.సి.వో స్వీకరించిందని చెప్పడానికి సంకేతమా అన్నట్లు– చైనా ఇటీవలి కాలంలో సాధించిన ఆశ్చర్యకర పురోగమనాన్ని ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించింది. ఇండియా రష్యా నుంచి చమురు కొని ఎక్కువ లాభానికి అమ్ముకుంటున్నదనే సాకు ప్రధానంగా ముందుకు తెచ్చి భారత్, బ్రెజిల్ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు దారుణంగా వేటు– వేశాయి. నిజానికి ట్రంప్ ఉన్మాదపూరితంగా తయారైనాడు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా తయారైందనీ, దాంతో వ్యాపారం చేయడమంటే కోరి ఏకపక్ష వినాశనం కొని తెచ్చుకోవడమేననీ నోరు పారేసుకున్నాడు. సైనిక ఘర్షణల విరమణలో తన పాత్రకు భారత్ తగినంత గుర్తింపునివ్వలేదని కూడా ట్రంప్ కుదేలైపోయాడు. ఆయన సహాయకులొకరైతే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి భారత్ కారణమనేంత వరకూ వెళ్లారు. ఇవన్నీ ఎంత వరకూ నిజాలో ఎవరైనా ఊహించుకోవచ్చు. ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునే విధంగా భారత్‌ను లొంగదీసు కోవడమే ఇక్కడ అమెరికా ప్రధానోద్దేశంగా ఉంది. బహుళ ధృవ ప్రపంచ దృశ్యం, సామర్థం, సత్తా ఏమిటో తియాన్‌జిన్ చూపెట్టింది. సీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, నరేంద్ర మోడీలు అక్కడ వుండటం సుస్థిర ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్పింది. ప్రాంతీయ, ప్రపంచ భద్రతపై ఎస్.సి.వో కేంద్రీకరించింది. ఇజ్రాయిల్, అమెరికాల సైనిక దాడులను తీవ్రంగా ఖండించింది. అవి అంతర్జాతీయ చట్టాలనూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించేవిగా వున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారానికి తూట్లు పొడిచేవిగా జరిగాయని పేర్కొంది. తియాన్‌జిన్ సమావేశానికి ముందు మోడీ, జిన్‌పింగ్‌లు శిఖరాగ్ర సమావేశం జరిపినప్పుడే గాలి ఎటు– వీస్తున్నదీ స్పష్టమైపోయింది. భారత్, చైనాలు భాగస్వాము లేగానీ విరోధులు కాద న్నది ఉమ్మడి స్ఫూర్తిగా వచ్చిన ప్రధాన సందేశం. బహుళ ధృవ ప్రపంచం, వాణిజ్య స్వేచ్ఛను ప్రముఖంగా చెబుతూ న్యాయమైన, సహేతుకమైన పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను కనుగొనాలని ఈ రెండు దేశాలు అవగాహనకు వచ్చాయి. విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నట్టుగా ప్రపంచ వాణిజ్య సుస్థిరత సాధించడంలో ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల పాత్రను ప్రస్తావించాయి. విధానపరమైన స్వీయ నిర్ణయాధికారాన్ని ఇరు దేశాలు పాటిస్తాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకునే దిశలో బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని సీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. మొత్తం భారత్, చైనా సంబంధాలను సరిహద్దు సమస్యను బట్టి మాత్రమే నిర్ణయించరాదని కూడా ఆయన చెప్పారు. ఈ క్రమంలో విశాల భౌగోళిక దృష్టితో భారతదేశ ప్రయోజనాలను ట్రంప్ చూడటం లేదని తేలిపోయింది. ఆసియాలో బలాబలాల సమతుల్యతకు సంబంధించి భారత దేశం విలువేమిటో ఆయనకు తెలియలేదని అర్థమై పోయింది. భారత అమెరికా సంబంధాలను గమనిస్తున్న వారికి మాత్రం ఇది పెద్ద ఆశ్చర్యం కలిగించదు. ఇది ఎప్పుడో జరగవలసి వున్నదే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ..కాల్పుల విరమణకు తానే కారణమంటూ ఉన్మాద పూరితంగా ట్రంప్ ఏకపక్షంగా చెప్పుకోవడం చూసినప్పుడే ట్రంప్ టెంపరితనం ప్రపంచానికి అర్థం అయ్యింది. ఇండియా, పాకిస్తాన్‌లను ఒకే గాటకట్టి చూడటం కూడా ట్రంప్ కుంచిత త్వానికి పరాకాష్టగా చూడాలి. అమెరికాతో వాణిజ్యంలో దానిపై ఆధారపడటాన్ని వదులుకోవడం వల్ల కలిగే పెద్ద దెబ్బను తట్టుకోవడానికి భారత్ సిద్దం కావాలి. స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. మనం అమెరికాపై ఆధారపడకుండా అవసరమైన మేర బతకడం నేర్చుకుంటే ట్రంప్‌కు పట్టిన దయ్యం దిగివస్తుంది.

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

మొదటిపేజీ తరువాయి..



తిరిగి సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ సంప్రోక్షణ చేసి సుప్రభాతం, బిందె తీర్థం, బాలభోగం, నిజాభి సహస్రనామార్చన నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు స్వామివారి దర్శనాలకు అనుమతించనున్నారు. ఆ తర్వాత తలుపులు మూసివేయనున్నారు. మధ్యాహ్నం 12, సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాల బ్యాచ్ రద్దు చేశారు. వాహన పూజలు మధ్యాహ్నం వరకే నిర్వహిస్తామని తెలిపారు. వేములవాడ ఆలయం కూడా మూతపడనుంది. మధ్యాహ్నం ఆలయం మూసివేసి సోమవారం తెల్లవారు జామున తెరుస్తామని ప్రకటించారు. తిరుమల, శ్రీశైలం, కనకదుర్గ ఇలా ప్రధాన ఆలయాలన్నీ మూసివేయనున్నారు.

## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు అస్వస్థత
### అపోలోకు తరలించి చికిత్స

హైదరాబాద్,సెప్టెంబర్6(సాక్ష్యం): సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను జూబ్లీహిల్స్ అపోలో ఆసుప్రతికి తరలించారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు– వైద్యులు వెల్లడించారు. శ్రీశైలం దర్శనం కోసం వెళ్లిన ఆయన శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ఆయన్ను జూబ్లీహిల్స్???లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన పోలీసు ఉన్నతాధికారులంతా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నా రు.
శుక్రవారం నగరానికి చేరుకున్న ఆయన హైదరాబాద్ జోన్ సీబీఐ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 1న కేంద్రానికి అధికారికంగా లేఖ రాసింది. ఈ పరిణామం జరిగిన వెంటనే సీబీఐ డైరెక్టర్ స్వయంగా హైదరాబాద్‌కు రావడం హాట్ టాపిక్‌గా మారింది.

## కెనడా నుంచే ఖలిస్థాన్ గ్రూపులకు నిధులు

మొదటిపేజీ తరువాయి..

ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నాయని తెలిపింది. కెనడాతోపాటు ఇతర దేశాల్లో ఖలిస్థానీ గ్రూపులు నిధులు సేకరిస్తున్నాయని కెనడా ఆర్థికశాఖ ఓ నివేదిక విడుదల చేసింది. హమాస్, హెజ్‌బొల్లా వంటి మిలిటెంట్లకు కూడా తమ దేశం నుంచే నిధులు అందుతున్నాయంటూ నివేదికలో పేర్కొంది. విరాళాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, హత్యల ద్వారా ఉగ్రసంస్థలు నిధులు పొందుతున్నాయని కెనడా ఆర్థిక శాఖ నివేదిక వెల్లడించింది. విరాళాలను ఆ సంస్థలు దుర్వినియోగపరుస్తున్నాయని పేర్కొంది. తమ కార్యకలాపాల కోసం ఉగ్రసంస్థలు వివిధ రకాల పద్ధతులు అనుసరిస్తుంటాయని తెలిపింది. క్రిప్టో కరెన్సీ, క్రౌడ్ ఫండింగ్ ద్వారా కూడా నిధుల సేకరిస్తుంటాయని తెలిపింది. భారత్‌లో విధ్వంసం సృష్టించేందుకు ఖలిస్థానీ అతివాద గ్రూపులు కెనడా కేంద్రంగా వ్యూహాలు అమలు చేస్తున్నాయని ఈ ఏడాది మొదట్లో కెనడా నిఘా విభాగం తన నివేదికలో పేర్కొంది. 'హింసాత్మక మార్గాల ద్వారా పంజాబ్‌ను స్వతంత్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కృషి చేస్తూ కెనడా సహా పలు దేశాల్లో నిధులు సేకరిస్తున్నారని తెలిసింది. ఇంతకు ముందు వీరికి కెనడాలో పెద్ద ఎత్తున నిధుల సేకరణ నెట్‌వర్క్ ఉన్నప్పటికీ, ఇప్పుడు చిన్న చిన్న వ్యక్తుల గుంపులుగా మారినట్లు కనిపిస్తోంది. నాన్ ప్రాఫిట్ సంస్థలను హమాస్, హెజ్‌బొల్లా గ్రూపులు దుర్వినియోగం చేస్తున్నాయి. ఖలిస్థానీ గ్రూపులు కూడా విరాళాలు సేకరించడానికి ఇదే పద్ధతిని ఉపయోగిస్తున్నాయి. అయితే ఇలా సేకరించే ఆదాయం ఉగ్రవాద సంస్థల మొత్తం బడ్జెట్‌లో చాలా తక్కువ శాతమే. కెనడాలో అక్రమ మాదక ద్రవ్యాల రవాణానే అతి పెద్ద మనీ లాండరింగ్ ముప్పు. దీని ద్వారా ఏటా బిలియన్ల డాలర్ల అక్రమ ఆదాయం వస్తోంది' అని నివేదికలో అంచనా వేసింది. '2025 అసెస్‌మెంట్ ఆఫ్ మనీ లాండరింగ్ అండ్ టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ రిస్క్స్ ఇన్ కెనడా అనే పేరుతో ఈ నివేదిక విడుదలైంది. 1980 మధ్యకాలం నుంచి హింసాత్మక మార్గాలను ఉపయోగించి పంజాబ్ లో ఖలిస్తాన్ అనే స్వతంత్ర దేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నారని కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ 2024 నివేదికను జూన్ 18న విడుదల చేసింది. రెండు నెలల తర్వాత ఈ రిపోర్ట్ విడుదలైంది. కెనడా కేంద్రంగా ఉన్న ఖలిస్థానీ తీవ్రవాదులు హింసాత్మక కార్యకలాపాల్లో కొనసాగుతున్నారని నివేదికలో పేర్కొంది. ఇది కెనడా జాతీయ భద్రతకు, కెనడియన్ ప్రయోజనాలకు ముప్పు అని హెచ్చరించింది. కెనడాలో ప్రో–ఖలిస్థానీ కార్యకలాపాలు నిర్భయంగా కొనసాగుతున్నాయన్న భారత్ చేస్తున్న ఆరోపణలు నిజమని ఈ నివేదిక చూస్తే అర్థమవుతోంది. ఇక దశాబ్దాల తరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి. కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో గతంలో చేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని చేసిన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్య సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో కెనడా ఎన్నికల్లో కార్నీ నేతృత్వంలోని లిబరల్స్ పార్టీ భారీ ఆధిక్యంలో విజయం సాధించింది. ఆయన భారత్‌కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ మెరగవుతున్నాయి.

## ఆద్యంతం కనులవిందుగా
# శోభాయాత్ర

మొదటిపేజీ తరువాయి..

ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, –టె–లిఫోన్ భవన్, తెలుగుతల్లి ÷–లఫైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు– ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు– చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహగణపతితో పాటు– అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన బాలాపూర్ లడ్డూ వేలం పాట ఘనంగా సాగింది. ఈ సారి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది. దీన్ని కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ అనే వ్యక్తి రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. వేలంలో 38 మంది భక్తులు పాల్గొన్నారు. గతేడాది ఈ లడ్డూను రూ.30.01 లక్షలకు కొలను



అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, –టె–లిఫోన్ భవన్, తెలుగు తల్లి ÷–లఫైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు. నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గతేడాదికంటే ఈసారి లడ్డూ ధర రూ.4.99 లక్షలు అధికంగా పలికింది. లడ్డూ విజేత దశరథగౌడ్‌ను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ– సన్మానించింది. 'బాలాపూర్ లడ్డూ అంటే నాకు చాలా ఇష్టం. ఆరేళ్లుగా దీని కోసం ప్రయత్నిస్తున్నా. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ లడ్డూ దక్కింది. ఎంతో సంతోషంగా ఉందని దశరథగౌడ్ పేర్కొన్నారు. బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం ఆరేళ్లుగా ప్రయత్నిస్తున్నాని లడ్డూ విజేత లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ గణేశుడి లడ్డూ దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. బాలాపూర్ గణేశ్ అంటే తనకు చాలా ఇష్టమని, గత కొన్నేండ్ల నుంచి ఇక్కడికి వస్తున్నట్లు– పేర్కొన్నారు. ఇవాళ ఆ భగవంతుడు నాకు లడ్డూను దక్కించాడు.. చాలా సంతోషంగా ఉందని లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. లడ్డూ విజేత దశరథ గౌడ్‌ను ఉత్సవ కమిటీ– సన్మానించింది. రూ. 35 లక్షల నగదును ఉత్సవ కమిటీకి దశరథ గౌడ్ అందించారు. రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న బాలాపూర్ గణేశుడి లడ్డూ మరోసారి భారీ ధర పలికింది. గత రికార్డులను బ్రేక్‌చేస్తూ వేలం పాటలో రూ.35 లక్షలకు కర్మాన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇది గతేడాదికంటే రూ. 4.99 లక్షలు అధికం. 2024లో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితికి చెందిన కొలను శంకర్ రెడ్డి రూ.30.01 లక్షలకు దక్కించుకున్నారు. బాలాపూర్ గణేశుడి ఊరేగింపు తర్వాత గ్రామంలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించారు. ఇందులో మొత్తం 38 మంది పాల్గొన్నారు. వారిలో ఏడుగురు స్థానికేతరులు ఉన్నారు. భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా కొనసాగాయి. హుస్సేన్ సాగర్‌లో.. ప్రసిద్ధ బాలాపూర్ గణేశ్ నిమజ్జన ప్రక్రియ పూర్తయింది. క్రేన్ 12 వద్ద బాలాపూర్ గణపతిని నిమజ్జనం చేశారు. భారీ ఊరేగింపు, కోలాటాలు, నృత్యాల మధ్యచేరుకున్న గణపతిని గంగ ఒడికి చేర్చారు.అనుకున్న సమయానికి ఖైరతాబాద్, బాలాపూర్ గనేశ్‌ల నిమజ్జనం పూర్తయ్యింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్ బండ్‌కు భారీగా గణనాథులు, భక్తులు తరలి వచ్చారు. సచివాలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం వాతావరణం చల్లబడటంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం వైభవంగా సాగుతోంది. నవరాత్రి ఉత్సవాల్లో లంబోదరులకు ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు నిమజ్జనానికి తరలిస్తున్నారు. వివిధ రూపాల్లో ఏర్పాటు– చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాలు బేగంబజార్ నుంచి ట్యాంక్‌బండ్‌కు తరలి వెళ్తున్నాయి. హనుమాన్, నరసింహ, వేంకటేశ్వరుడు, శ్రీకృష్ణుడు, శివుడి రూపాల్లో ఉన్న భారీ గణనాథుడి ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వినాయక నిమజ్జనోత్సవం వైభవంగా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలోనే



ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు నగరం వేది–కై–ందన్నారు. అర్ధరాత్రి 12 గంటల్లోపు అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని చెప్పారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు– తెలిపారు. సిబ్బంది కృషి వల్ల అంతా బాగా జరుగుతోందన్న ఆయన.. నిమజ్జనోత్సవంలో పాల్గొన్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ.2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్ లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాధుని లడ్డు వేలంపాట అందరి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్కడ గణపతి లడ్డు వేలంపాటలో రూ.1.87 కోట్లు– పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ.2.32 కోట్లు– పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ– సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటు–చేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్దులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నిమజ్జనం ముగిసిన అనంతరం డీజీపీ జితేందర్ మీడియాతో మాట్లాడారు. విజయవంతంగా ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం ముగిసింది. గత ఐదేండ్ల నుంచి విజయవంతంగా నిమజ్జనం సాగుతుంది. సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిమజ్జన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. బాలాపూర్ గణేష్ కూడా నిమజ్జనానికి బయలుదేరింది.. సాయంత్రం 4 గంటల్లోపు బాలాపూర్ గణనాథుడు నిమజ్జనం అవుతుంది. సాయంత్రం ట్యాంక్ బండ్, హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో నిమజ్జనాలకు వినాయకులు తీసుకొస్తున్నారు. ప్రజలు, మండపాల్లో వినాయకుడిని త్వరగా నిమజ్జనానికి తీసుకు రావాలి. పోలీసుల సూచనలు పాటిస్తూ భక్తులు ముందుకు వెళ్లాలని డీజీపీ సూచించారు. నిమజ్జన ప్రక్రియ నేపథ్యంలో హైదరాబాద్ నగరమంతా పటిష్ట బందోబస్తు ఏర్పాటు– చేశామన్నారు. 8 వేల మంది పోలీసులను ఇతర జిల్లాల నుంచి తెప్పించి భద్రతా ఏర్పాటు– చేశాం. రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్‌లో బందోబస్తు పెట్టాం. ఎప్పటికప్పుడు నిమజ్జనాల ప్రక్రియను డీజీపీ ఆఫీసులో, బంజారాహిల్స్ ఐసీసీసీలో మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ బైంసాలో నిమజ్జనాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. వరంగల్ జిల్లాలో నిన్న నిమజ్జనం పూర్తయింది. రాష్ట్రంలో 1.60 లక్షలు విగ్రహాలు పెట్టారు.. 80వేలు పూర్తయ్యాయి.. 36 వేలు పెండింగ్ ఉన్నాయి.. ఇంకా నిమజ్జనాలు కొనసాగుతున్నయని డీజీపీ తెలిపారు

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

మొదటిపేజీ తరువాయి..

మంత్రుల సాధికార కమిటీ– తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జీఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు– బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు



నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు– చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు– తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు. ఈ విషయంతోనే ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టీ– కొత్త రేట్లు– సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.

## రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడం కష్టం

మొదటిపేజీ తరువాయి..

ఘర్షణ' అని పేర్కొన్నారు. 'అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేస్తా' అని అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెప్పారు. కానీ ఆ హామీని నెరవేర్చలేకపోతున్నానని ట్రంప్ తాజాగా అంగీకరించారు. డొనాల్డ్ ట్రంప్ శ్వేతసౌధంలో అమెరికా కాంగ్రెస్ సభ్యులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఇప్పటి వరకు తాను ప్రపంచవ్యాప్తంగా 7 అతిపెద్ద యుద్ధాలను ఆపానని చెప్పారు. అయితే రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని మాత్రం ఆపలేకపోయానని తెలిపారు.గత 7 నెలల కాలంలో నేను చేసినంతగా మరెవరూ చేయలేదు. నేను ఏకంగా 7 అతిపెద్ద యుద్ధాలను ఆపాను. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఓ ఘర్షణ ముగియడం అసాధ్యమని అందరూ అనుకున్నారు. కానీ నేను కేవలం రెండు గంటల్లోనే దాన్ని ముగించాను. అంతేకాదు 35–37 ఏళ్లుగా జరుగుతున్న సుదీర్ఘ యుద్ధాలను కూడా ఆపేశాను. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నాకు ఉన్న స్నేహబంధం ఉంది. అందువల్ల మాస్కో–కీవ్ యుద్ధాన్ని ముగించడం చాలా సులువైన పని అని అనుకున్నాను. కానీ అది అంత సులువు కాదు. ఈ రెండు



దేశాల మధ్య యుద్ధాన్ని ఆపడం అత్యంత కష్టతరంగా మారిందని అన్నారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించి, శాంతి ఒప్పందం కుదర్చడం కోసం డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇటీవల అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఆ చర్చలు ఫలప్రదమైనట్లు ట్రంప్ చెబుతున్నారు. అయినప్పటికీ కాల్పుల విరమణకు అధికారిక ఒప్పందం మాత్రం కుదరకపోవడం గమనార్హం. ఇంతకు ముందు భారత్, రష్యాలపై డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. దిల్లీకి దూరమయ్యామంటూ తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. భారత్‌తోపాటు రష్యాకు కూడా దూరమైనట్లు తెలిపారు. ఆ దేశాలు చీకటి చైనా చేతిలో పడ్డట్లు కనిపిస్తోందని తెలిపారు. ఈ మేరకు పుతిన్, జిన్‌పింగ్, మోదీ ఫొటోను పోస్టు చేశారు.షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్, వ్యంగ్యంగా పోస్ట్ పెట్టారు. "భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా" అంటూ సెటైరికల్‌గా పోస్ట్ చేశారు. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు.ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ, తామంతా ఒకటే అన్నట్లు సంకేతాలిచ్చారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించగా, వారి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు తాజాగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ సుదీర్ఘ చర్చలు

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు– తెలుస్తోంది. ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సుదీర్ఘంగా చర్చలు కొనసాగాయి. మాజీ మంత్రులు కేటీ–ఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ– అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు– తెలుస్తోంది. హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు– సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు– సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు– తెలుస్తోంది. ఈ మేరకు రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు. తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్‌ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది. మరోవైపు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తో సత్తుపల్లి మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య ఈరోజు భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కి వెళ్లిన సండ్ర ఆయనతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా, సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ స్థితిగతులు, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి వంటి అంశాలు వీరి భేటీలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది.



నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలపై సండ్ర.. కేసీఆర్‌కు వివరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సమావేశం మర్యాదపూర్వకంగానే జరిగిందని, రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత లేదని సండ్ర వర్గీయులు చెబుతున్నప్పటికీ, తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీకి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది.

## ముంబైలో ఉగ్ర బెదిరింపులు

### నిందితుడిని పట్టుకున్న పోలీసులు
### స్నేహితుడిపై ప్రతీకారం కోసం ఉత్తుత్తి బెదిరింపులు

ముంబయి,సెప్టెంబర్6(సాక్షం): దేశ ఆర్థిక రాజధాని ముంబయికి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబయి పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. వినాయక నిమజ్జనం వేళ ... ఈ బెదిరింపు మెయిల్ రావడంతో పోలీసులంతా అప్రమత్తమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టు–దిట్టం చేశారు. ఈ బెదిరింపులపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బీహార్‌లోని పాటలీపుత్రకు చెందిన అశ్విని కుమార్‌గా గుర్తించారు. అతడిని నోయిడాలో అరెస్టు చేశారు. తన స్నేహితుడిపై ప్రతీకారం తీర్చుకోవడానికే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తెలిసింది. ఫిరోజ్ అనే వ్యక్తి తనపై 2023లో కేసు పెట్టడని, దీంతో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించినట్లు– నిందితుడు తెలిపాడు. దీంతో కోపంతో రగిలిపోయిన అతడు.. దీనికి ప్రతీకారంగానే ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు– వివరించాడు. ఈ మేరకు నిందితుడి నుంచి ఏడు మొబైల్ ఫోన్స్, మూడు సిమ్ కార్డ్స్, ఆరు మెమరీ కార్డ్స్ తదితర వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ అధికార వాట్సాప్ నంబర్‌కు గత శుక్రవారం ఒక బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. తాము పాకిస్థాన్‌కు చెందిన లష్కరే జీహాదీ గ్రూప్‌నకు చెందినవారమని, 14 మంది ఉగ్రవాదులు నగరంలోకి ప్రవేశించారని, అనంత చతుర్దశి సందర్భంగా నగరంలోని 34 చోట్ల 34 మానవ బాంబులను మోహరించామని అందులో తెలిపారు. మానవ బాంబులతో కూడిన పలు వాహనాలను ముంబై నగరమంతా మోహరించామని, వారి వద్ద ఉన్న 400 కేజీల ఆర్డీఎక్స్ వల్ల కోటి మంది మరణిస్తారని మెసేజ్‌లో బెదిరించారు. వెంటనే దీనిపై అధికారులకు సమాచారం ఇవ్వడంతో –క్రైమ్ బ్రాంచ్ దీనిపై దర్యాప్తు ప్రారంభించింది. యాంటీ– –టెర్రరిస్ట్ స్క్వాడ్, ఇతర దర్యాప్తు సంస్థలు కూడా రంగంలోకి దిగాయి. పోలీసులు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. తాజాగా నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో విషయం తెలిసింది.

## 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టు



మొదటిపేజీ తరువాయి..

లిమిటెడ్ (బిల్ట్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) మోడల్‌లో వాంగ్చు నదిలో గరిష్ట స్థాయి జలవిద్యుత్ ప్రాజెక్టును ప్రారంభించున్నాయి. ఈమేరకు భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో ఒప్పంద సంతకాలు జరిగాయని అదానీ కంపెనీ కీలక ప్రకటన చేసింది. వాంగ్చు ప్రాజెక్టులో విద్యుత్ ప్లాంట్, సంబంధిత మౌలిక సదుపాయల ఏర్పాటుకు దాదాపు రూ.6,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. ప్రాజెక్టు నివేదిక ఇప్పటికే పూర్తవడంతో, 2026 ప్రథమార్థం నాటికి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. భూమి పూజ చేసిన ఐదు సంవత్సరాలలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. "వాంగ్చు జలవిద్యుత్ ప్రాజెక్ట్ భూటాన్ గరిష్ట శీతాకాల డిమాండ్‌ను చాలావరకు తీరుస్తుంది, ఆ సమయంలో జల విద్యుత్ ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. వేసవి నెలల్లో, ఇది భారతదేశానికి విద్యుత్‌ను ఎగుమతి చేస్తుంది" అని అదానీ పవర్ %జజూల హ్రీ% ఛ్యాలియ అన్నారు. భూటాన్‌లో 5,000 మెగావాట్ల జలవిద్యుత్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి అదానీ గ్రూప్, డిజిపిసి మధ్య మే 2025లో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం చేపట్టనున్న మొదటి జలవిద్యుత్ ప్రాజెక్టు ఇది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భవిష్యత్ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూప్, %ఆఖ%ఆ% మరిన్ని చర్చలు జరుపుతున్నాయి. అదానీ పవర్ భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు. %ఆఖ%ఆ% భూటాన్ ఏకైక ఉత్పాదక సంస్థ, ప్రస్తుత ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో 2,500 %వీజె% కంటే కొంచెం ఎక్కువగా ఉంది. 2040 నాటికి 25,000 %వీజె% ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే భూటాన్ ఆకాంక్షతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. భూటాన్ రాయల్ గవర్నమెంట్, వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ %చ% ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ వాటాదారులు. భూటాన్ జల విద్యుత్ వనరులను అభివృద్ధి చేయడంలో ప్రధాన పాత్ర పోషించడానికి 2008లో స్థాపించబడిన ఇది జీవిక జల విద్యుత్తును దాటి సౌర వనరులను కూడా ఉపయోగించుకునే దిశగా విస్తరించింది.

## ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ'




మొదటిపేజీ తరువాయి..

రామజోగయ్య శాస్త్రి (దేవర–చుట్టమల్లే) అవార్డు సొంతం చేసుకున్నారు. కాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా)లో మరోసారి సత్తా చాటారు. ఆయన వరుసగా మూడో ఏడాది కూడా సైమా అవార్డును గెలుచుకుని హ్యాట్రిక్ సాధించారు. ఈ అరుదైన విజయం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ ఘనత వెనుక ఉన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది తనకు ఎంతో విన్రమతను కలిగించే క్షణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ, తనకు నిరంతరం ప్రేమను, గుర్తింపును అందిస్తున్నందుకు సైమా వారికి ధన్యవాదాలు తెలిపారు. తన ఈ విజయం వెనుక దర్శకుడు సుకుమార్ ప్రోత్సాహం ఎంతో ఉందని, ఈ ఘనత ఆయనకే దక్కుతుందని స్పష్టం చేశారు. అలాగే, ఈ విజయంలో భాగమైన 'పుష్ప' చిత్ర బృందానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నటీనటులు, సాంకేతిక నిపుణులు, నిర్మాతలు, ఇతర సిబ్బంది సహకారం మరువలేనిదని అన్నారు.అంతేకాకుండా, ఈ అవార్డును తన అభిమానులకే అంకితం ఇస్తున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. తనపై అచంచలమైన ప్రేమను కురిపిస్తూ, ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తున్న అభిమానులకు ఇది తన ప్రేమపూర్వక కానుక అని పేర్కొన్నారు. ఈ అవార్డుల కార్యక్రమంలో గెలుపొందిన ఇతర విజేతలకు, నామినేట్ అయిన వారికి కూడా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓటరు జాబితాలో సమగ్ర సవరణపై
## ఈసీ కసరత్తు!




మొదటిపేజీ తరువాయి..

చర్చించనున్నట్లు చెప్పారు.పోల్ అథారిటీ బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేసిందని అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 10న జరగనున్న సమావేశం ప్రాముఖ్యాన్ని సంతరించుకుందని అధికారులు తెలిపారు. ఫిబ్రవరిలో జ్ఞానేశ్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది మూడో %జజూ%ల సమావేశం. బీహార్ తర్వాత, దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం స్పెషల్ రివిజన్ నిర్వహించనుందని పేర్కొన్నారు. 2026లో అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో 2025 చివర్లో ఈ కసరత్తు ప్రారంభించే అవకాశం ఉంది. బిహార్‌లో ఎస్‌ఐఆర్‌పై ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో దీన్ని మరింత పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఎన్నికల అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు ఆరా తీయనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతోపాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా వివిధ చర్యలు తీసుకోనున్నారు. బంగ్లాదేశ్, మయన్మార్ అక్రమ వలసదారులపై వివిధ రాష్ట్రాల్లో చర్యలు తీసుకుంటున్న వేళ ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అయితే బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించింది. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002–04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణ చేపట్టాయి. ఈ క్రమంలోనే ఇటీవల దిల్లీ, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల సీఈవోలు వివరిసారి ఎస్‌ఐఆర్ చేపట్టిన అనంతరం ప్రచురించిన ఓటర్ల జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. కాగా, బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోన్న వేళ రాష్ట్రంలో ఎస్‌ఐఆర్ ముసాయిదా జాబితాను ఆగస్టు 1న ఈసీ విడుదల చేసింది. దీనిని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేయడంతోపాటు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచింది. అనర్హులైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 1లోగా తెలియజేయాలని పేర్కొంది. అయితే సెప్టెంబర్ ఒకటి డెడ్‌లైన్‌ను పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారించింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. ఫిర్యాదుల విషయంలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేయాలని పేర్కొంటూ బిహార్ లీగల్ సర్వీస్ అథారిటీకి ఆదేశాలు ఇచ్చింది. సెప్టెంబర్ 30 తర్వాత కూడా అభ్యంతరాలను స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలు చివరి తేదీవరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకు ఎన్నికల సంఘం తెలిపింది. ఇదే విషయాన్ని కోర్టు పిటిషనర్ల వద్ద ప్రస్తావించింది.

## ట్రంప్ భావాలను అభినందిస్తున్నా..

మొదటిపేజీ తరువాయి..

ట్రంప్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇరు దేశాల సంబంధాలపై కూడా సానుకూల పరిణామాలను అభినందించారు. భారత ప్రధాని మోదీతో మంచి స్నేహం ఉందని..ఆయన గొప్ప ప్రధానమంత్రి అని ట్రంప్ అన్నారు. ఇద్దరం ఎల్లప్పుడూ స్నేహితులమేనని చెప్పుకొచ్చారు. కాకపోతే ఈ ప్రత్యేక సమయంలో మోదీ చేస్తున్నదే తనకు నచ్చడం లేదన్నారు. కానీ ఇరు దేశాల మధ్య ఉన్న బంధం మాత్రం చాలా ప్రత్యేకమైందని వెల్లడించారు. చింతించాల్సిన పని లేదని.. అప్పుడప్పుడు విభేదాలు సహజంగా జరుగుతుంటాయని ట్రంప్ చెప్పుకొచ్చారు.చైనా కారణంగా భారత్, రష్యాను కోల్పోయామన్నారు. ఆ రెండు దేశాలు చైనా చీకటిలోకి వెళ్లిపోయాయని ఇటీవల చైనాలో మోదీ–పుతిన్–జిన్‌పింగ్ కలిసి ఉన్న ఫొటోను తన సొంత సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్ చేశారు. దీనిపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ..మోదీ మంచి స్నేహితుడని..రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. భారత్‌పై ట్రంప్ ముందు 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధాలు పెట్టుకున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకాలు విధించినట్లు బాంబ్ పేల్చారు. దీంతో భారత్‌పై అత్యధికంగా 50 శాతం సుంకం విధించినట్లైంది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్.. మోదీపై వ్యాఖ్యలు చేయడం.. దానికి ప్రధాని సానుకూలంగా స్పందించడం భోగోళికంగా రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు అమెరికాలో జరిగే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కావడం లేదని సమాచారం. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ద్వారా తెలుస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటుందని అమెరికా భారత్‌పై అదనపు సుంకాలు విధించిన వేళ ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో భారత్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. యూఎన్ జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ సెప్టెంబర్ 9న ప్రారంభంకానుంది. ఇవి సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు కొనసాగనున్నాయి. ఇందులో సర్వసభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు జరుగుతాయి.

## డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు

మొదటిపేజీ తరువాయి..

సమాచారం. 'మెఫ్', 'ఎక్స్‌టీసీ' వంటి పేర్లతో తయారుచేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు మహారాష్ట్ర పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం అరెస్ట్ అయిన నిందితులను ముంబయికి తరలించి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ఈ కేసులో మేడ్చల్ పోలీసులు కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నారు. రాష్ట్రంలో మత్తు పదార్థాలు అనేవి లేకుండా చేస్తామని ప్రభుత్వం చెబుతుంటే.. ఒక్కసారిగా వేల లీటర్ల మత్తు పదార్థాలను సీజ్ చేయడం హాట్ టాపిక్ అవుతోంది. అది కూడా మహారాష్ట్ర నుంచి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వచ్చి దాడులు చేస్తే ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారీ విషయం బయటకు వచ్చింది. పోలీసులు సీజ్ చేసిన మత్తు పదార్థాల విలువ ఎంత ఉంటుందనేది అధికారికంగా ఇంకా అంచనా వేయలేదు.

## నిమజ్జనోత్సవాల్లో సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా హుస్సేన్ సాగర్ వద్దకు సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న



గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు– సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. నిమజ్జనం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జన ఏర్పాట్లు– పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

## తన ప్రస్థానం తెరిచిన పుస్తకం

మొదటిపేజీ తరువాయి..

ఫ్యామిలీ మెంబర్స్‌తో ముచ్చటించారు. ఎన్నారై సెల్ చైర్మన్ అనిల్ కూర్మాచలం లేని లోటు కనిపిస్తోందని.. 2012–13 లో తాను మొదటిసారి వచ్చినప్పుడు అనిల్ మొదటి ఎన్‌ఆర్‌ఐ మీటింగ్ తనతోనే ఇక్కడ ఏర్పాటు చేశారని గుర్తు చేసుకున్నారు. ఎన్‌ఆర్‌ఐ టీఆర్‌ఎస్ పార్టీ మొదట పుట్టిందే లండన్‌లోనేని.. యూకే ఎన్నారై వల్లే ప్రపంచవ్యాప్తంగా టీఆర్‌ఎస్ పార్టీ వ్యాప్తి చెందిందని అన్నారు. "కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అనేక అద్భుతాలు సాధించింది. అప్పుడు దేశంలో నానుడి ఉండేది. బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అని ఉండేది.. కానీ కేసీఆర్ గారి పాలనతో తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే కాదికి తెచ్చారు.. గత పదేళ్లలో గూగుల్‌లో సెర్చ్ చేసినా మీకు తెలుస్తుంది. పర్ క్యాపిటా ఇన్‌కమ్‌లో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. పర్ క్యాపిటా పవర్ వాడకంలో ఇండియాలో తెలంగాణ టాప్. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణ రాష్ట్రానికి దరిదాపుల్లో కూడా ఏ రాష్ట్రం లేదు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు నల్లా ద్వారా అందించింది కేసీఆర్. మేనిఫెస్టోలో పెట్టుకోకపోయినా ఇంటికి తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీళ్లివ్వకపోతే ఓట్లు అడగను అని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాదులో ఇండస్ట్రీస్‌కి పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు కట్టు ఉండేది. గ్రామీణ ప్రాంతంలో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. అర్ధరాత్రి వేళల్లో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల




నాణ్యమైన కరెంటును ఇచ్చారు. టీఆర్‌ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు కేసీఆర్ ఉదయం లేచాగానే పవర్ పై సమీక్ష చేసే పవర్ కొనుగోలు ట్రెప్స్ ని చూసేవారు. ఆయన ఫోకస్‌గా పనిచేయడం వల్ల తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని నర్ నల్ కోసం చేసిన కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు.. వాచ్‌మెన్ జాబ్ చేసినా పిల్లని ఇస్తారు కానీ రైతు అని అంటే పిల్లని ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. వ్యవసాయం అంటే చిన్నచూపు ఉండేది. అలాంటి పరిస్థితులు నుంచి కేసీఆర్ రైతుబంధు అని ఒక కార్యక్రమం చేపట్టి.. ప్రతి సంవత్సరం 10000 రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవారు. 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు వ్యవసాయానికి అందించారు.. సాగునీరుని అందించాము దాని ద్వారా వ్యవసాయం లాభసాటిగా మారింది.2014కి ముందు ఎక్కడ చూసినా రెండు మూడు లక్షలకు మించి ఎకరం ఉండేది కాదు.. ఇప్పుడు తెలంగాణలో ఎక్కడ చూసినా కూడా 30 నుండి 50 లక్షల ఎకరం తక్కువ లేదు.. ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు.. ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చు.. కేసీఆర్ గారు తెలంగాణ ఓ గొప్ప రాష్ట్రంగా అభివృద్ధి జరుగుతున్నదని అని చెప్పేవారు. ఈరోజు పాలకులో నెగిటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది.ప్రస్తుతం తెలంగాణలో ఈరోజు అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. ఏ శాఖలో చూసినా అవినీతి పెరిగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాళేశ్వరం అంటే లక్ష లక్ష కోట్ల రూపాయలు పోయాయని దుష్ప్రచారం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌస్‌లు, 203 కిలోమీటర్ల టన్నెలు, 1500 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 98 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ 600 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్ చేయడం.. ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు వస్తాయి.. కాళేశ్వరం మోటర్లను మిడ్ మానేరు నుంచి ఆపరేట్ చేస్తాం. 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు వస్తాయి. యావరేజ్ రైన్ ఫాల్ ఉన్న సంవత్సరంలో ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసుకుంటే అక్కడి నుండి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఎక్కడ వర్షపాతం లేకున్నా మేడిగడ్డ వద్ద నీళ్లు ఉంటాయి.. ఎంత ఇబ్బంది వచ్చినా అక్కడ నీళ్లు ఉంటాయి.. కాళేశ్వరంలో 141 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. 50 టీఎంసీలతో మల్లన్న సాగర్.. ఇక్కడి నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి అన్నారు. 7000 కోట్లతో టెండర్లు కూడా పిలిచారు. మల్లన్న సాగర్ కూలిపోతే కాళేశ్వరం నీళ్లను మూసీకి ఎలా తీసుకెళ్తావు రేవంత్ రెడ్డి..? గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశావు.. అక్కడికి సోర్స్ కాళేశ్వరం మల్లన్న సాగరే కదా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కట్టిన కాంగ్రెస్ ప్రాజెక్టులు ఎస్‌ఆర్‌ఎస్‌పీ గాని కూలిన కడెం, ఎల్లంపల్లి, పెద్దవాగు ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి..? మూడు నాలుగు వందల కోట్లతో మేడిగడ్డ రిపేర్ అయిపోతుంది. కానీ లక్ష కోట్లు అని దుష్ప్రచారం చేస్తుంది కాంగ్రెస్. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాల కోసం పాలించాలని విధంగా రాజకీయాలు చేయకూడదు.." అని హరీష్ రావు హితవు పలికారు.

Canara Bank
A Government of India Undertaking
సిండికేట్ Syndicate

ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A, ప్లాట్ నం. 83, ప్రీ లెయిజ్ మెన్షన్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం: 040-27725283

Ref: No.2752/ARMB/PN/FHM/0109/2025 Date: 01-09-2025

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)
(అనుబంధం IV చట్టంలోని రూల్ 8(1) ప్రకారం)

| రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారులు | |
|---|---|
| M/s ఫోహిం ప్లాస్టిక్స్ B 45 1 ఇం.నం. 11 13, రోడ్ నం. 5, మున్సిపల్ పార్క్, ఎదురుగా, హరిపురి కాలని, సరూర్‌నగర్, హైదరాబాద్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500035. | శ్రీ కందాల శ్రీకాంత్ తండ్రి కె లక్ష్మణరావు B 45 1, హరిపురి కాలని, సరూర్‌నగర్, హైదరాబాద్ కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500035 |

శ్రీమతి ఫోహిం బేగం భర్త సయ్యద్ మోసిన్ 2 3 48 హెచ్ 2, క్వాలి బాగ్, అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500013.

అయితే: కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (ఇకపై "చట్టం"గా సూచిస్తారు) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో కలిపి సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, రుణగ్రహీతలు M/s ఫోహిం ప్లాస్టిక్స్, ప్రొపైటర్ మహమ్మద్ దాని (ప్రొప్రైటర్) శ్రీమతి ఫోహిం బేగం (ఇకపై "రుణగ్రహీతలు"గా సూచిస్తారు), నోటీసులో పేర్కొన్న రూ. 83,26,676.28/- (రూపాయలు ఎనభై మూడు లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల డెబ్బై ఆరు మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ 23.05.2025న డిమాండ్ నోటీసు జారీ చేశారు.
రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 (4) రూల్ 8 & 9తో చదవబడు రూల్ ప్రకారం అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని సెప్టెంబర్ 01, 2025న స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో ఏదైనా లావాదేవీలు చేయవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఏదైనా లావాదేవీలు రూ. 85,12,953.90/- (రూపాయలు ఎనభై ఐదు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల యాభై మూడు మరియు పైసలు తొంభై మాత్రమే) మరియు దానిపై వడ్డీకి కెనరా బ్యాంక్ ఛార్జీకి లోబడి ఉంటాయి.
సెక్యూర్ ఆస్తిని తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము.

స్థిరాస్తి వివరాలు
స్థిరాస్తి

1. మెదక్ జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ తూప్రాన్, జి.పి.మనోహర్, ఎం.పి. తూప్రాన్, కెతె.పి. మెదక్, తూప్రాన్ మండలం, మనోహర్ గ్రామంలో ఉన్న సర్వే నం. 779, 780, 797, 800 నుండి 807, 810 నుండి 822 మరియు 823 వరకు ఓపెన్ ప్లాట్ నెం.113 యొక్క మొత్తం 213.0 చదరపు గజాల విస్తీర్ణం 178.0 చదరపు మీటర్లకు సమానం మరియు హద్దులు క్రింది విధంగా ఉన్నాయి. ఉత్తరం: ప్లాట్ నెం.112 దక్షిణం: ప్లాట్ నెం. 114, తూర్పు: 50 అడుగుల వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.126. CERSAI అసెట్ ఐడి: 200083799291, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి: 400082020939. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ కందాల శ్రీకాంత్.
2. మెదక్ జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ తూప్రాన్, జి.పి.మనోహర్, ఎం.పి. తూప్రాన్, కెతె.పి. మెదక్, తూప్రాన్ మండలం, మనోహర్ గ్రామంలో ఉన్న సర్వే నం. 779, 780, 797, 798, 800 నుండి 807, 810 నుండి 822 మరియు 823 వరకు ఓపెన్ ప్లాట్ నెం.99 యొక్క మొత్తం 209.0 చదరపు గజాల విస్తీర్ణం, 174.74.0 చదరపు మీటర్లకు సమానం మరియు హద్దులు క్రింది విధంగా ఉన్నాయి. ఉత్తరం: ప్లాట్ నెం.100, దక్షిణం: ప్లాట్ నెం. 98, తూర్పు: ప్లాట్ నం.80, పశ్చిమం: 50 అడుగుల వెడల్పు గల రోడ్డు, CERSAI అసెట్ ఐడి: 200083799291, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి: 400082020939. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ కందాల శ్రీకాంత్.

తేది: 01-09-2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

చిట్యాల సెప్టెంబర్ 6(సాక్ష్యం):
మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు చిట్యాల మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నందు



ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయులే తమ విద్యార్థులను బాధ్యత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులదని తెలియజేశారు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానం చేయడం జరిగింది సన్మాన గ్రహీతలు యం సుభాషిణి,సిహెచ్ నిర్మల,జి.ఇందిర,జి శైలజ,యం.డి. అశ్రఫ్ అలీ,జి శంబయ్య,వై సరిత,యన్ విజయలక్ష్మి,జె మల్లిఖార్జున్,యం చంద్రకళఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, యాదయ్య,సత్తయ్య,నాగరాజు, ఉపాధ్యాయ సంఘ నాయకులు సుధాకర్ రెడ్డి,నాగయ్య,శ్రీనివాస్ రెడ్డి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

చిట్యాల సెప్టెంబర్ 6(సాక్ష్యం):
చిట్యాల మండలం రెడ్డి బావి దగ్గర జాతీయ రహదారిపై మినీ గూడ్స్ వాహనము కావేరి ట్రావెల్స్ సంబంధించిన బస్సు ఢీకొట్టడంతో నార్ల భాను ప్రసాద్ మృతి చెందడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం



చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఏలూరు నుండి %ూా37ాఖ%3775 నెంబరు గల టాటా మినీ గూడ్స్ వెహికల్ లో నలుగురు వ్యక్తులు నార్ల ఫణి కుమార్,నార్ల భాను ప్రసాద్,రమేష్ బాబు,లక్ష్మి ఏలూరు నుండి హైదరాబాద్ మియాపూర్ కి వెళ్తుండగా రెడ్డి బావి వద్ద జాతీయ రహదారి పక్కన ఆపి ఉన్న లారీని అకస్మాత్తుగా చూసి బ్రేక్ వేయడంతో వెనక నుండి వస్తున్న %ూా 34 %0614 నెంబరు గల ఆర్టీసీ బస్సు డ్రైవరు కుడివైపుకు బస్సును తిప్పడంతో బస్సు వెనకనే ఉన్న %ూా 16ుది%0222 నెంబర్ గల కావేరి ట్రావెల్స్ సంబంధించిన బస్సు ను డ్రైవర్ పెట్లూరి రమణయ్య అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపి మినీ గూడ్స్ వెహికల్ వెనక నుండి బలంగా ఢీకొట్టడంతో గూడ్స్ వెహికల్ లో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలు కావడం వెంటనే చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వెహికల్ లో ముందు డ్రైవర్ పక్కన ఆ కూర్చున్న వ్యక్తి మరణించారు కానీ డాక్టర్ తెలియజేశారు మిగతా ముగ్గురిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ కామినేని హాస్పిటల్ తో తరలించడం జరిగింది. మృతుడు గాయాలైన వ్యక్తులు అందరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంగన్నగూడెం గ్రామం పెద్దదేవి మండలం ఏలూరు జిల్లాకు చెందినవారుగా ఎస్సై మామిడి రవి కుమార్ తెలిపారు.

## ఘనంగా గురుపూజోత్సవం

చిట్యాల సెప్టెంబర్ 6(సాక్ష్యం):
చిట్యాల పట్టణంలో పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు గ్రూపులో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ



సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి సుశీల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. అనంతరము పాఠశాల ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజయానికి బాటలు వేసేది విద్య మాత్రమే అన్నారు అలాంటి విద్యను అందిస్తూ దేశం గర్వపడేలా ప్రతి ఒక్కరిని తీర్చిదిద్దాలని అహర్నిశలు కృషి చేసేది ఉపాధ్యాయులు మాత్రమే అన్నారు విద్యార్థులు తమ జీవితాంతం గుర్తుంచుకోవడం గురువులకు గొప్ప పురస్కారం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అండాలు ఉపాధ్యాయులు చిలక రాజు శ్రీనివాస్,ఏ పద్మజ,కోనం శ్రీనివాస్, ఏ కవిత,ఎన్ సైదులు,బి శైలజ రెడ్డి, సాదిక్,ఎం సౌమ్య,ఎన్ సరళ,డి కుసుమ,నవీన్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి, బీఆర్ఎస్ వి దిగజారుడు రాజకీయాలు

### గన్ మెన్లను కేటాయించాలని తాపత్రయం

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

నలగొండ, సాక్ష్యం:
మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్చుకోలేక బిజెపి-బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి విమర్శించారు.శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమనివారు హెచ్చరించారు. నల్లగొండ పట్టణంలోని1నెంబర్ వినాయక విగ్రహం వద్ద గణేష్ నిమజ్జనం రోజు బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు,మాజీ ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు పట్ల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వాళ్లను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్సవ కమిటీ ఆహ్వానంతో నిమజ్జనం రోజు ఒకటో నెంబర్ విగ్రహం ఆహ్వాన కమిటీ పిలుపు మేరకే మంత్రి రావడం జరిగిందని అన్నారు. మంత్రి మాట్లాడుతుండగా తనను స్టేజి పైకి పిలవలేదని అక్కసుతో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఘర్షణ వాతావరణం సృష్టించాడని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.150 కోట్లతో లతీఫ్ షాప్ గుట్ట,బ్రహ్మంగారి ఘాట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టిందని చెప్పాడు తప్పు కాంగ్రెస్ చేస్తుందని చెప్పి రాజకీయాలు చేయలేదన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షుడికి కనీస రాజకీయ



అవగాహన లేదని ధ్వజమెత్తారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు జరుగుతుంటే బిజెపి జిల్లా అధ్యక్షుడు ఇది జీర్ణించుకోలేక పోయాడని అన్నారు.ఘర్షణ వాతావరణం సృష్టించడానికి ప్రయత్నించగా పోలీసులు అతన్ని అక్కడి నుంచి తరలించారని అన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కూడా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించాడని విమర్శించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ ఎమ్మెల్యే గన్మెన్ల కోసం పాకులాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులతో దాడులు చేయించుకుని గన్ మెన్ లు పెట్టుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. గన్ మెన్ల కోసం ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్న వీరిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. మేము దేవుని దగ్గర ఎన్నడూ రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత 25 సంవత్సరాలుగా అభివృద్దే ధ్యేయంగా,పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నాడని అన్నారు. వ్యక్తిగతంగా, పరోక్షంగా10 వేల మందికి సహాయం అందించాడని అన్నారు.నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నోటి దురుసు వలన గత ఎన్నికల్లో ప్రజలు 54 వేల ఓట్లతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని గెలిపించడం జరిగిందని అన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటమి,ఎంపీ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రెండు మూడు పార్టీలు మారిన వ్యక్తి కూడా యూరియాపై చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని, స్థాయిని మించి మంత్రిపై విమర్శనాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ నియోజక వర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్నాడని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు.నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా అని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యేను ప్రజలు గత ఎన్నికలలోనే చీకొట్టారని, అతనిని ప్రజలు ఎప్పుడో మరిచిపోయారని అన్నారు.చిల్లర రాజకీయాల కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మేము సహనం కోల్పోతే గణేష్ నిమజ్జనం రోజే వారిద్దరికీ గన్ మెన్లు వచ్చేవారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన సాగుతుందని పేర్కొన్నారు.అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు.

రాజకీయ లబ్ధి కోసం బిజెపి, బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తుంటారని విమర్శించారు.

ఎక్కడ లేని విధంగా నల్లగొండలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు ఉందని ధ్వజమెత్తారు. గణేష్ నిమజ్జనం రోజు నల్లగొండలో జరిగిన సంఘటనే నిదర్శనం అని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి,రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కమిటీ సభ్యుడు కుసుకుంట్ల రాజిరెడ్డి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా అశోక్ సుందర్, నాయకులు బొజ్జ శంకర్, సురిగి వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్,పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు,కంచర్ల ఆనంద్ రెడ్డి,ఇటికాల శ్రీనివాస్,పిల్లి యాదగిరి యాదవ్,పెండెం పాండు,ఎగ్గడి సుజాత,బొబ్బలి స్వరూప రెడ్డి,పిల్లి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ శంకర్ ఝా మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, సెప్టెంబర్ 6 (సాక్ష్యం న్యూస్ ):
యంసిపిఐ(యు) మాజీ పోలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ కేంద్ర కమిటీ శాశ్వత రాజస్థాన్ కోటా తల్వాండిలో తన 88 సంవత్సరాల వయస్సులో వృద్ధాప్యంతో అమరత్వం పొందిన పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నేత కామ్రేడ్





ఆహ్వానితులు కామ్రేడ్ విజయ్ శంకర్ ఝా మృతి ప్రజా ఉద్యమాలకు, ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేటలోని ఓంకార్ భవన్ లోఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో విజయ్ శంకర్ ఝా చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు.
అనంతరం పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ విజయ్ శంకర్ ఝ కార్మిక ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూనే రాజస్థాన్ రాష్ట్ర పార్టీ నిర్మాణంలో మోహన్ పునామియాతో కలిసి కీలకమైన బాధ్యతలు నిర్వహించిన గొప్ప మార్క్సిస్ట్ నాయకుడని ఉన్నారు. కామ్రేడ్ ఓంకార్ చూపిన బాటలో బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకవర్గ శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యత కోసం నిరంతరం పరితపించిన గొప్ప వ్యక్తి అని అలాంటి వ్యక్తి మరణం కష్టజీవుల పోరాటాలకు కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధననే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఐక్య ప్రజానాట్యమండలి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న వంగల రాగసుద పార్టీ రాష్ట్ర నాయకులు కుటుంబ బాబురావు నాగెల్లి కొమురయ్య కనకం సంధ్య జిల్లా నాయకులు మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి కొత్త కొండ రాజమౌళి కేశెట్టి సదానందంఐ ఐతమ్ నాగేష్ మాలోత్ మల్లికార్జున్ ప్రభాకర్ ఓదేలు దాసు కుమారస్వామి నరసయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అందించడంలో పాలకులు విఫలం

### సిపిఎం పార్టీ అద్వర్యంలో రాస్తారోకో

ఖానాపురం, సెప్టెంబర్ 6(సాక్ష్యం న్యూస్ ):
రైతులకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు ,అశోక్ నగర్ మాజీ సర్పంచ్ ముంజల సాయిలు అన్నారు. ఖానాపురం మండలం అశోక్ నగర్ లో సిపిఎం మండల కమిటి,అఖిల భారత రైతుసంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ యూరియా కోసం రాత్రింబవళ్ళు రైతులు లైన్ లు కడుతున్న పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. చాటలో తవుడు పోసి కుక్కల కొట్లాటలా గా పాలకులకు రైతులతో అడుకుంటు



న్నారన్నారు. లారీ యూరియా బస్తాలు తెప్పించి ఇదిగో ఇస్తున్నాం అదిగో ఇస్తున్నామంటూ రైతులు రోజుల తరబడి లైన్ లో నిలుచున్న ఇచ్చె ఒక బస్తా యూరియా కూడ అందడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు యూరియా ను తెప్పించి రైతుల ఇబ్బందులు తొలగించాలన్నారు. అదను దాటిన పోలాలు యూరియా లేక దెబ్బతింటున్నాయన్నారు. రైతులకు సరిపడా యూరియాను అందించాలని అధికారయంత్రాగం అదిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కుదురుపాక రాములు , బీర శ్రీనివాస్ , రాజెందర్ ,ముంజాల రమేష్ , గుజ్జ ఎలెందర్ , మద్ది అశోక్ , భుక్య సమ్మయ్య , పలువురు రైతులు పాల్గోన్నారు.

## మహిళల శక్తివృద్ధిపై ఎంపీ కావ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్

వరంగల్, సెప్టెంబర్ 6 (సాక్ష్యం న్యూస్ ):
గోవా రాష్ట్రంలో ఫ్రిడ్రిక్ ఎబర్ట్ స్టిఫ్టుంజ్ ఇండియా సంస్థ ఆర్గనైజ్



చేసిన సెమినార్‌లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య మహిళలు డిజిటల్ ప్రపంచంలో ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళల శక్తివృద్ధికి అవసరమైన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ చిన్న మధ్యతరగతి ఆదాయం కలిగిన దేశాల్లో మహిళలు పురుషుల కంటే 8శాతం తక్కువగా మొబైల్ ఫోన్లు కలిగి ఉన్నారని, స్మార్ట్ ఫోన్ వినియోగంలో 13 శాతం తేడా ఉన్నట్లు వివరించారు. 405 మిలియన్ల మంది మహిళలు ఇంకా డిజిటల్ ప్రపంచానికి చేరుకోలేదని, దీని వల్ల మహిళల అభివృద్ధికి పెద్ద



ఆటంకమవుతున్నట్లు తెలిపారు. భారతదేశంలో 75 శాతం మహిళలు మాత్రమే మొబైల్ ఫోన్ కలిగి ఉండగా, స్మార్ట్ ఫోన్ వినియోగం కేవలం 35 శాతం మాత్రమే ఉందని వెల్లడించారు.
ఈ డిజిటల్ గ్యాప్ వల్ల మహిళల ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్య సేవలు పొందడంలో సమస్యలు ఏర్పడుతున్నాయని చెప్పారు. మహిళల పురాతన శక్తి ప్రతీకగా వరంగల్ ప్రాంతంలోని చారిత్రక ఘటనలను వివరించారు. కాకతీయ రాణీ రుద్రమదేవి నాయకత్వం, సమ్మక్క - సారలమ్మ పూజలు వంటి చారిత్రక సంఘటనలతో మహిళల శక్తిని వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం, వడ్డీరహిత రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.344 కోట్ల వడ్డీలేని రుణాలను విడుదల, ఆరోగ్యసేవలకు 10 లక్షల వరకూ సౌకర్యం, 2,500 నెలకు ఆర్థిక సహాయం వంటి సమర్థమైన పథకాలు అమలు అవుతున్నట్లు వివరించారు. డిజిటల్ లో మహిళల అసమానతలు తగ్గించేందుకు తక్కువ ధరకే మొబైల్ డివైసులు అందించడం, డిజిటల్ విద్య, మౌలిక సదుపాయాలు పెంపొందించడం అత్యవసరమని వరంగల్ ఎంపీ డా. కావ్య అన్నారు. ఈ దిశగా ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం గణనీయమైన కృషి చేస్తున్నదన్నారు. ఈ సదస్సులో మహిళ నాయకులు తమిళనాడు ఎంపీ ఆర్.సుధ , ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి తోబాటు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను నివారించాలి

– రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం




**చిట్యాల సెప్టెంబర్ 6(సాక్ష్యం)** యూరియా కొరతను నివారించాలి తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రైతులు వేసిన పంటలకు సరిపడా యూరియా అంధక డీలర్ షాపుల వద్ద ఎదురుచూసే దుస్థితి వచ్చిందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం విమర్శించారు శనివారం నాడు చిట్యాల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి జూన్ నెల నాటికే 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాల్సి ఉన్న కేవలం నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకపోవడం వల్ల తీవ్రమైన యూరియా కొరతను తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్నారని అన్నారు పెండింగ్ లో ఉన్న 5 లక్షల మెట్రిక్ టన్నులతో పాటు ఈ రెండు నెలల కాలంలో రైతాంగానికి అవసరమున్న యూరియాను కూడా కలిపి ఇవ్వాల్సినటువంటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్షత పూరితమైనటువంటి ధోరణితో బిజెపి పాలిత రాష్ట్రాలకు ఎక్కువగా అందిస్తూ తెలంగాణ రాష్ట్రంపై వివక్షత చూపిస్తూ కావలసినంత యూరియాను ఒకేసారి అందించకుండా విడతల వారీగా ఇవ్వడంతో ఎప్పుడు వస్తుందో యూరియా అని రైతాంగం యూరియా కోసం ఎదురుచూసే విధంగా బిజెపి సర్కారు చేస్తుందని విమర్శించారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటాను ఒకేసారి దిగుమతి జయించి యూరియా కొరత లేకుండా రైతాంగ సమస్యలను పరిష్కరించి వ్యవసాయ పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అయితే రాజు నరసింహా నాయకులు అవిశెట్టి శంకరయ్య మాదిరబోయిన వెంకన్న చిరబోయిన గట్టయ్య బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8 న చలో మేడ్చల్ కలెక్టరేట్

– పెన్షన్ల పెంపుకై మహాధర్నా



**ఉప్పల్ , సెప్టెంబర్ 6 (సాక్ష్యం)** పెన్షన్ పెంచాలని డిమాండ్‌తో విలాంగులు , చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో జరిగే కలెక్టర్ కార్యాలయ ముందు మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు వారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం పెన్షన్లు పెంచాలని పంగ ప్రణయ్ కుమార్ మాదిగ పేర్కొన్నారు. ఈ పత్రిక సమావేశం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులూ కొరపాక అంజి మాదిగ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్ పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగమాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తమ ఎన్నికల మేనిఫెస్టో వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఉన్నదాంట్లో రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదన్నారు. మీ కాలయాపనతోని పరిపాలన కొనసాగుతుందని చేయూత పెన్షన్ దారుల ఆగ్రహానికి గురికాకముందే వృద్ధులకు రూ. 4000 రూపాయలు వితంతులకు రూ. 4000 రూపాయలుగీత కార్మికులకు బిడి కార్మికులకు రూ.4000 వికలాంగులకు రూ.6000 చెల్లించి 20 నెలల బకాయి ని కూడా వెంటనే మంజూరు చేసి వృద్ధుల వితంతువుల వికలాంగుల అభిమానాన్ని చూడగలగాలని పేర్కొన్నారు. అందుకుగాను వికలాంగులు వృద్ధులు వితంతువులు, అసరా పింఛన్ దారుల ఆధ్వర్యంలో వేలాది మందితో ఈ నెల సెప్టెంబర్ 8,న చలో జిల్లా కలెక్టరేట్ పేరుతో మహాధర్నా పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం నుండి నుండి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివెచ్ పి ఎస్ నాయకులూ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో
# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**చిట్యాల సెప్టెంబర్ 6(సాక్ష్యం)** ఎస్టీ స్లాబ్ ను సవరించి నిత్యవసర సరుకులు ధరల భారం తగ్గించడంతో చిట్యాల బీజింగ్ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. దీపావళి కానుకగా పేద మధ్యతరగతి కుటుంబాల దృష్టిలో ఉంచుకొని జీఎస్టీస్ లాభం సవరించి ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించినందుకు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్,రుద్రవరం లింగస్వామి,చికిలంమెట్ల అశోక్, కన్నబోయిన మహాలింగం,పల్లె వెంకన్న,అశోక్,గంజి గోవర్ధన్, రామకృష్ణ, కందటి చంద్ర రెడ్డి, దామరోజు నాగరాజు,నల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ అనుకూలత “సౌర శక్తి “

విద్యుత్ శాఖ ఏఈ మంగమ్మ

**ఖానాపురం సెప్టెంబర్ 6 (సాక్ష్యం న్యూస్ ) :** పర్యావరణానికి హానికరం కానటువంటి 'సౌరశక్తి 'ఒక పునరుత్పాదక శక్తి వనరని, కాలుష్య రహిత సమాజం ఏర్పాటు కోసం సౌరశక్తి (సోలార్ )విద్యుత్ ను ఉపయోగించుకోవాలని విద్యుత్ శాఖ ఖానాపురం ఏఈ మంగమ్మ తెలిపారు. ఈసందర్భంగా సౌరశక్తి పథకం గురించి ఏఈ వివరించారు. సౌరశక్తిపై ఆధారపడటం వల్ల దేశం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంతో పాటు, ఇంధన భద్రతను మెరుగుపరుచుకోవచ్చునన్నారు.

**మోడల్ సోలార్ గ్రామాలు:**

ఇందన వనరుల అభివృద్ధి సంస్థ( టీజీఆర్ ఈడీసీఓ ) మోడల్ సోలార్ విలేజ్ లను ఎంపిక చేసినట్లు తెలిపారు. వరంగల్ జిల్లాలోని ఖానాపురం మండలంలోని ఖానాపురం , బుధరావుపేట , పర్వతగిరి (మం) గ్రామం :పర్వతగిరి ,మం.గ్రా :ఇల్లందు, మం.గ్రా:రాయపర్తి మం.గ్రా : నెక్కొండ మోడల్ సౌరశక్తి గ్రామాలుగా ఎంపికయ్యాయని తెలిపారు. ఈప్రాంత ప్రజలు సౌరశక్తి పథకంను సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్‌లో నేషనల్ పోర్టల్ “ పీఎం సూర్యఘర్ “ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. సౌరశక్తిని ఉపయోగించుకోవడం వల్ల విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని, పచ్చదనం ,పరిశుభ్రమైన వాతావరణానికి దోహదపడుతుందన్నారు. గ్రామాల్లో ప్రధానమంత్రి సూర్యఘర్ : ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని వినియోగించుకుని అందరూ సౌరశక్తి కోసం సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల సంస్థాపన కోసం బ్యాంకు రుణాలను పొందవచ్చునని వివరించారు.



**సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సబ్సిడి :**

పునరుత్పాదక శక్తి ని పెంచుకోవడానికి గ్రామంలో ఉన్న ప్రజలు తమ ఇళ్ల పైన సోలార్ ప్లాంట్ ఏర్పరుచుకునేవారికి (నివాస గృహాలకు) సబ్సిడీ వస్తుంది. గృహాలకు తగిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ సామర్థ్యం సగటు నెలవారీ విద్యుత్ వినియోగం, 0–150 యూనిట్లు ఉంటే 1–2 కిలో వాట్స్ విద్యుత్ ప్లాంట్ సామర్థ్యం అవసరం ఉంటుందన్నారు. నెలకు 150–300 యూనిట్లు ఉంటే 2–3 కిలో వాట్స్ సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్ ను పెట్టుకోవాలన్నారు. సబ్సిడీ వివరాలు 2 కిలో వాట్స్ (కె డబ్ల్యు) కి రూ. 60,000 , 3 కిలో వాట్స్ కి రూ.78,000 లు సబ్సిడీ వస్తుందని తెలిపారు.ప్రజలు తమ ఈళ్ళపై రూఫ్టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పరుచుకోవడానికి బ్యాంకుల నుండి రుణాలు పొందవచ్చునన్నారు. అత్యధికంగా ఏర్పరుచుకుంటే వాళ్ళ గ్రామం మోడల్ సోలార్ విలేజ్ గా ఎంపిక అయ్యే అవకాశం ఉంది. మోడల్ సోలార్ విల్లెజ్ స్కీం లో ఉన్న గ్రామాలూ పోటీపడే కాలం అంటే పోటీ ప్రారంభ తేదీ నుండి పోటీ కాలం 06 (ఆరు) నెలలు ముగిసిన తర్వాత, గ్రామ రెవెన్యూ సరిహద్దులో ఏర్పాటు చేయబడిన మొత్తం పంపిణీ చేయబడిన పునరుత్పాదక శక్తి సామర్థ్యం అంచనా వేస్తారు. గ్రామంలో అత్యధిక సామర్థ్యం ఉన్న గ్రామాన్ని ఆ జిల్లాకు మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక చేస్తారు. తద్వారా ఆ గ్రామానికి సీఎఫ్ ఎ (సెంట్రల్ ఫైనాన్సియల్ అసిస్టెన్సీ ) ద్వారా కోటీ రూపాయలు అందించబడుతుందని తెలిపారు. ఈ పథకం కింద గ్రాంట్ పూర్తిగా పంచాయతీ లేదా కమ్యూనిటీ సమిష్టి యాజమాన్యంలో మరియు నిర్వహణ నిమిత్తం ఉంచబడుతుందన్నారు. అట్టి డబ్బులతో అన్ని ప్రభుత్వ భవనాలకు పైకప్పు సౌర విద్యుత్ ప్లాంట్లు, సౌర ఆధారిత విద్యుత్ దీపాలు, స్వయం సహాయక సంఘాల ద్వారా జీవనోపాధి కోసం సౌరశక్తితో పనిచేసే పరికరాలు, కమ్యూనిటీ సోలార్ ప్లాంట్ (బ్యాటరీ నిల్వతో లేదా లేకుండా), సోలార్ అగ్రి–పీవీ పంప్ లను అమర్చుకోవచ్చునని వివరించారు.

## నోటీస్ బోర్డ్ పై
# ఎంపీటీసీ జెడ్పీటీసీ ఓటర్ల ముసాయిదా జాబితా




**చిట్యాల సెప్టెంబర్ 06(సాక్ష్యం)** రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకారం మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గంల ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు ఎంపీటీసీల వారిగా రూపొందించిన ఓటర్ల ముసాయిద జాబితా ను శనివారం నాడు మండల పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డుపై లిస్టు పెట్టబడిందని ఎంపీడీవో ఎస్వీ జయలక్ష్మీ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ,ఎంపీఓ కార్యాలయ పర్యవేక్షకులు జీ మనోహర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ చిత్రపటానికి
# క్షీరాభిషేకం చేసిన భవన నిర్మాణ కార్మికులు



**చిట్యాల సెప్టెంబర్ 06(మన సమాజం):** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంతరెడ్డి తీసుకున్న కీలక నిర్ణయాలు కార్మిక వర్గంలో సంతోషాన్ని నింపాయి. శనివారం చిట్యాలలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంతరెడ్డి ప్లెక్సికి పాలాభిషేకం నిర్వహించి కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల ప్రమాద భీమా పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు, అంగవైకల్యం కలిగిన వారికి రెండు లక్షల నుంచి ఐదు లక్షలకు, సహజ మరణానికి రెండు లక్షల రూపాయలుగా నిర్ణయించడం ఎంతో హర్షణీయమని అన్నారు. కార్మిక వర్గం సంక్షేమానికి సీఎం తీసుకున్న నిర్ణయం ఎంతో ఉపయోగకరమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పాల నర్సింహ్మా, కార్యదర్శి మంచాల గణేష్, కోశాధికారి విజయ్, పాల కృష్ణ మాదిగ, బాలకృష్ణ, రాజలింగయ్య, బాలముత్యాలు, చంద్రయ్య, కృష్ణ, నాగేష్, యాదయ్య, నర్సింహ్మా, క్రిష్టయ్య పాల్గొన్నారు.

### భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి
### (ఉప్పల్ శాఖ) స్వాగత వేదికను సందర్శించిన కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ , సెప్టెంబర్ 6 (సాక్ష్యం)....**చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికను సందర్శించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ 11 రోజులు పవిత్ర పూజలు అందుకొని నిమజ్జనానికి బయలుదేరిన గణనాథులకు స్వాగత వేదిక ఏర్పాటు చేసి వారికి స్వాగతం పలుకుతూ మండప నిర్వహక్కులకు మంచినీళ్ళు పులిహోర పొట్లాలు అందిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందిస్తూ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితికి భాగ్యనగరంలోనే ఒక ప్రత్యేకత ఉందని ప్రతి ఒక్కరినీ సంఘటితం చేసి ఐక్యతను చాటే ఉత్సవ సమితి సభ్యులందరినీ వినాయక చవితి సందర్భంగా అభినందిస్తూ వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కమిటీ సభ్యులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, ఈగ సంతోష్ ముదిరాజ్,కోకొండ జగన్, చిలుకూరి శ్రీకాంత్, విటల్, వినోద్, బొమ్మల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేత పరిశ్రమపై విద్యార్థులకు అవగాహన



**చిట్యాల సెప్టెంబర్ 6(సాక్ష్యం)** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామంలోని నేత పరిశ్రమలను పట్టణానికి చెందిన ఆక్స్ఫర్డ్ విద్యార్థులు శనివారం సందర్శించారు. పవర్ లూమ్స్, హ్యాండ్లూమ్స్ పద్ధతుల్లో బట్టలు తయారయ్యే విధానాన్ని విద్యార్థులు ఈ సందర్భంగా తెలుసుకున్నారు. తరగతి గదుల్లో బట్టలు తయారు చేసే విధానాన్ని వినడం ద్వారా తెలుసుకున్న విద్యార్థులు దానిని ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా బట్టల తయారీపై వారు మరింత అవగాహనను ఏర్పరచుకున్నారు. పాఠశాల విద్యార్థులకు నేత కార్మికుడు మిరియాల ప్రభాకర్ బట్టల తయారీ విధానం గురించి వివరించారు. పత్తి వడకడం, నూలు తయారు చేయడం, కండెలు పట్టడం, బట్ట నేయడం గురించి ఆయన విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. పవర్ లూమ్ తో పాటు, మగ్గం పై వస్త్రం తయారీ విధానాలనులను విద్యార్థులు తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని ఉదయ సముద్రం ప్రాజెక్టుని విద్యార్థులు సందర్శించారు. వ్యవసాయ ఆధారిత రిజర్వాయర్ కావడంతో దాని ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయ సిబ్బంది బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెద్ది పద్మ, నమ్ముల ఆనంద్ కుమార్, భిక్షం రెడ్డి, షమీమ్ ఉన్నీసా బేగం, పి సంతోష, ఎస్ జ్యోతి

# విద్యార్థులు చదువులోనే కాదు ఆటల్లోనూ ముందుండాలి

– విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ



**కోదాడ సెప్టెంబర్ 6 (సాక్ష్యం)** విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లోనూ ముందుండాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి రామారావు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు.మూడు రోజుల క్రితం రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ పోటీలో కోమరబండ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలవడం సంతోషకారన్నారు.భౌషత్ లో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవిందు, పి ఈ టి కొండల్, శేషు గిరి చందూలాల్ సత్యనారాయణ రెడ్డి ఖలీల్ అహ్మద్ గిరి జ్యోతి మేడం పిడతల శ్రీను ఏడుకొండలు పిడిమత్స్యశాఖ డైరెక్టర్ నాగుల్, అబ్దుల్ రెహమాన్, రాయపూడి రమేష్, వరద చారి తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ నగర్ దేవాలయ విఘ్నేశ్వర మండప అర్చకులు
## శివకోటి పంతులుని ఘనంగా సన్మానించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

– సంస్కృతి పరమైన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకం

– కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో, హనుమాన్ నగర్ దేవాలయ విఘ్నేశ్వర మండపంలో ప్రతినిత్యం పూజలు నిర్వహిస్తున్న శివకోటి పంతులు గారికి శాలువాతో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఇట్టి తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడికి తొమ్మిది రోజుల నుండి ఘనంగా భక్తి భజనలతో, ధూప దాప నైవేద్యాలతో, అలంకరణతో, క్రమశిక్షణతో సంస్కృతి బద్ధమైన కార్యక్రమాలు నిర్వహించిన హనుమాన్ నగర్ హనుమాన్ మందిరం ఆలయ కమిటీ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఆ గణనాథుని యొక్క ఆశీస్సులు అందరిపై ఉంటూ దిన దిన అభివృద్ధి పథంలో ఉండాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలు ఆ గణనాథుడు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు మరియు భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో
# డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

రూ.12000 కోట్ల విలువైన ఎండి మెఫేడ్రోన్ స్వాదీనం

**ఉప్పల్, సెప్టెంబర్ 6 (సాక్ష్యం)** హైదరాబాద్ నగర శివార్లలోని చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా నడుస్తున్న అతిపెద్ద డ్రగ్స్ రాకెట్ ను పోలీసులు ఛేదించారు. ఓ రసాయన ఫ్యాక్టరీ ముసుగులో మాదకద్రవ్యాలు తయారు చేస్తున్న ఈ ముఠా గుట్టును రట్టు చేసి, సుమారు రూ.12,000 కోట్ల విలువైన ఎండీ (మెఫెడ్రోన్) డ్రగ్సు, ముడి రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# గంగమ్మ వడిలోకి గణపతి

– కూరపాటి క్లాత్ స్టోర్ వారి ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం

**సెప్టెంబర్ 06 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** మండల కేంద్రంలోని కూరపాటి క్లాత్ స్టోర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య నిమజ్జన కార్యక్రమసందడి కనులవిందుగా సాగింది. నవరాత్రులు సంప్రదాయ పద్ధతిలో పూజలందుకుని బాజాభజంత్రీలు,మేళ తాళాలు,నృత్యకోలాటాల సందడిలో శోభాయమానంగా శోభాయాత్రలో బయలుదేరిన బొజ్జ గణపయ్య శనివారము గంగమ్మ వడిలోకి పయనమయ్యాడు,ఈ శోభాయాత్రలో పద్మశాలీలు ప్రత్యేక ఆటపాటలతో సాగనంపుతూ ఆకర్షితులయ్యారు. విద్యా,ఉద్యోగ,వ్యాపారాలలో చల్లగా చూడాలని గణేషుడిని వేడుకున్నారు.అలాగే వీధులలోని భక్తులు విఘ్నేశ్వరుడిని దర్శనం చేసుకుని శోభాయాత్రను విజయవంతం చేశారు.



సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్
ఆదివారం 07 సెప్టెంబర్ 2025



# మాతృభాషతో చదువు, ఉద్యోగాల అనుసంధానం

## అప్పుడే ఇంగ్లీష్ వ్యామోహం తగ్గుతుంది
## తూమాటి దోణప్ప వర్దంతి కార్యక్రమంలో వెంకయ్య

విజయవాడ,సెప్టెంబర్6(సాక్ష్యం): చదువు, ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేసే దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు కదలాలని, అప్పుడే ఇంగ్లీషుపై వ్యామోహం పోతుందని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు అన్నారు.
తద్వారా మన మాతృభాషను పరిరక్షించుకుని, ముందుతరాలకు సగర్వంగా అందించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య తూమాటి దొణప్ప 30వ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. పుస్తక రూపకర్తలైన చెన్నపురి తెలుగు అకాడమీ సభ్యులు తూమాటి సంజీవరావు, తిరునగరి భాస్కర్‌తో పాటు- పుస్తకంలోని వ్యాసాలు




అందించిన రచయితలకు అభినందనలు తెలిపారు. మన జీవన విధానంలో మాతృభాష ఆయువుపట్టు- అని.. తెలుగు సంప్రదాయాలను పునరుజ్జీవం చేయాలని పిలుపునిచ్చారు. జానపద సాహిత్యం మొదలుకుని, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి తదితర విభాగాల్లో ఆచార్య దొణప్ప చేసిన కృషి మహోన్నతమైందని... సాహితీ సవ్యసాచిగా, సాహితీ కృషీవలుడిగా పేరు పొందారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతిగా దొణప్పని నియమించిన సందర్భంలో తాను అప్పటి సీఎం ఎన్టీఆర్‌ను ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించానని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది మహనీయుల కృషి ఫలితంగా... కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చినా, తెలుగు వెలుగులు భావితరాలకు అందకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన తెలుగు హోదా ఫలాలు భవిష్యత్ తరాలకు అందేందుకు తెలుగు వారంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# భ్రష్టు పట్టిన వ్యవస్థలకు పునరుజ్జీవం

## ధనదాహంతో వైద్యరంగం నిధులు దోపిడీ
## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

అమరావతి,సెప్టెంబర్6(సాక్ష్యం): వైద్య రంగం నిధులను దోపిడి చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన ధన దాహాన్ని తీర్చుకున్నారని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా భ్రష్టుపడ్డ.. అనేక వ్యవస్థలను తిరిగి స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తీవ్ర కృషి జరుగుతోందని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి దాహానికి బలి అయిపోయిన రంగాలను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో వైద్యశాఖ తీవ్రంగా దెబ్బతిన్నట్లు- కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. దాని పర్యవసానాలను కోవిడ్ సమయంలో అందరూ ప్రత్యక్షంగా అనుభవించారని చెప్పుకొచ్చారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి కాలంలో చంద్రబాబు రాష్ట్రానికి 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు- చేశారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలలో కేవలం ఐదు కాలేజీలను మాత్రమే తెచ్చారని విమర్శించారు. అవి కూడా నిర్మాణాలు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి అసంపూర్ణంగా వదిలిపోయిన కాలేజీ నిర్మాణాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని స్పష్టం చేశారు. ఇంకా అదనంగా 10 కొత్త మెడికల్ కాలేజీలను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వా మోడల్‌లో అభివృద్ధి చేస్తున్నట్లు- తెలిపారు. అయితే.. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని





ఊరువాడా డప్పు కొట్టుకుంటున్న జగన్మోహన్ రెడ్డి రూ.8,480 కోట్లకు గాను కేవలం రూ.1,451 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. ఇందులో రూ.975 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందించిందని పేర్కొన్నారు. జగన్ రెడ్డి నియోజకవర్గం పులివెందుల కాలేజీకి రూ.168 కోట్లు- పెండింగ్ వర్క్స్ ఉన్నాయని తెలిపారు. జాతీయ వైద్య మండలి పాడేరు, మార్కాపూరు, మదనపల్లి, ఆదోని, పులివెందుల్లోని కళాశాలల నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేసిందని ఆయన చెప్పుకొచ్చారు.

# ట్రేడ్ టారిఫ్స్ తీరు దారుణం

## కాలం చెల్లిన వలసవాద విధానాలని విమర్శలు
## అమెరికా సుంకాలపై పుతిన్ అసహనం

బీజింగ్,సెప్టెంబర్6(సాక్ష్యం): భారత్, చైనాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అండగా నిలిచారు. అమెరికా విధిస్తున్న సుంకాలను పరోక్షంగా వ్యతిరేకించారు. ఇరు దేశాలపై అమెరికా అవలంబిస్తున్న ట్రేడ్ టారిఫ్స్ ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన అన్నారు. చైనాలో తన నాలుగు రోజుల పర్యటన తర్వాత పుతిన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా వంటి దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని పుతిన్ అభిప్రాయపడ్డారు.



ఇలాంటి చర్యలు.. దీర్ఘకాలంగా ఉన్న ఆయా దేశాల సార్వభౌమాధికారంపై దాడులుగా భావించే అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. వలస రాజ్యాల యుగం ముగిసిందన్న పుతిన్.. భాగస్వాములతో జాగ్రత్తగా మాట్లాడాలని ట్రంప్‌కు హితవు పలికారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, చివరికి అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని పుతిన్ అన్నారు. మళ్లీ ఆయా దేశాల మధ్య సాధారణ పరిస్థితులు చూస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కేవలం ఒక సాకుగా మాత్రమే చూపి ట్రంప్ ప్రవర్తిస్తున్నారని పుతిన్ చెప్పారు. దీనికి ఉదాహరణగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రత్యక్ష సంబంధం లేని బ్రెజిల్ దేశంపై అమెరికా అదనపు సుంకాలను విధించడాన్నీ ఆయన ఎత్తి చూపారు. ఈసందర్భంగా మోదీతో కారులో జరిగిన సీక్రెట్ సంభాషణ గురించి ఓ విలేకరి ఆయన్ను ప్రశ్నించారు. దీనికి పుతిన్ బదులిస్తూ.. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించానని పేర్కొన్నారు. కాగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈ ఇద్దరు నేతలు కారులో ప్రయాణించారు. ఆ కారులో అమెరికా అధినేతతో జరిగిన సంభాషణ వివరాలు కూడా ఇప్పుడు పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. తాము 30 సెకన్లు మాత్రమే మాట్లాడుకున్నామని.. ట్రంప్ ఆరోగ్యంగా ఉండటం చూసి సంతోషంగా ఉన్నానని అతనితో చెప్పినట్లు- వెల్లడించారు. ఎస్‌సీవో సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. పది నిమిషాలు నిరీక్షించి మరీ.. మోదీని పుతిన్ తన కారులో తీసుకెళ్లారు. దాదాపు ముప్పావుగంటసేపు ఇరువురి నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. పుతిన్‌తో కారులో ప్రయాణించిన ఫొటోను మోదీ నాడు ఎక్స్‌లో పంచుకున్నారు. తమ మధ్య చర్చలు ఎప్పుడూ వివేకంతో జరుగుతాయని, ఈసారీ అద్భుతంగా సాగాయని తెలిపారు. అమెరికా సుంకాల బాదుడు నేపథ్యంలో వీరి ద్వైపాక్షిక భేటీ- తీవ్ర చర్చనీయాంశమైంది.

## పారిపోయిన ఇద్దరు రిమాండ్ ఖైదీల పట్టివేత

అనకాపల్లి,సెప్టెంబర్6(సాక్ష్యం): తప్పించుకు పారిపోదాం అనుకున్న వారి ఇద్దరి వ్యూహం ఫలించలేదు. తిరిగి మరలా కటకటాలు లెక్కపెట్టాల్సి వచ్చింది. చోడవరం సబ్‌జైలు నుంచి శుక్రవారం పరారైన ఇద్దరు ఖైదీలు ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. మాడుగుల చోరీ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బెజవాడ రాము హెడ్ వార్డర్ వీర రాజుపై సుత్తితో దాడి చేయగా.. నక్కా రవికుమార్ హెడ్‌వార్డర్ వద్ద ఉన్న తాళాలు తీసుకున్నాడు. ఇద్దరూ కలిసి ప్రధాన ద్వారం లాక్ తీసి పరారయ్యారు. పంచాయతీ మాజీ కార్యదర్శి నక్కా రవికుమార్ ఫించను డబ్బు కాజేసిన కేసులో రిమాండ్ ఖైదీగా సబ్‌జైలులో ఉన్నాడు. వీరిద్దరినీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని అనకాపల్లి పోలీసులకు అప్పగించారు.

## జగన్ యూరియా రాజకీయం తగదు

### రైతులకు లోటు లేకుండా యూరియా సరఫరా
### మండిపడ్డ టిడిపి అధికార ప్రతినిధి వర్మ

కాకినాడ,సెప్టెంబర్6(సాక్ష్యం): రైతుకు కావాల్సినంత యూరియా అందుతున్నప్పటికీ జగన్ కావాలని రాద్ధాంతం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఏపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లాకు 23,359 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా.. ఇప్పటికే 19, 385 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీ-ల ద్వారా అందిందని వివరించారు సత్యనారాయణ వర్మ. శనివారం పిఠాపురంలో వర్మ మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా యూరియాను అమ్ముకునే వారని ఆరోపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీ రేటు-కే యూరియా అందుతుంటే జగన్‌కు కనిపించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు యూరియాను సంపూర్ణంగా రైతులకు అందించని ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. జగన్ హయాంలో ధాన్యం రైతులకు ఏడాది గడిస్తేనే కానీ పైసలు వచ్చేవి కాదని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో నెల రోజుల్లోనే అన్నదాతలకు డబ్బులు అందించి రైతు పక్షపాతిగా సీఎం చంద్రబాబు నిలిచారని మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ పేర్కొన్నారు.

## మద్దతు ధరల కోసం ఆందోళన

### రోడ్డుపై బైఠాయించిన పొగాకు రైతులు

గుంటూరు,సెప్టెంబర్6(సాక్ష్యం): న్యాయం చేయాలనీ, పొగాకుకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం పొగాకు రైతులు ప్రత్తిపాడు నియోజకవర్గంలో వట్టి చెరుకూరు మండలం ఐదవ మైలు కొనుగోలు కేంద్రం వద్ద పాత మద్రాసు రోడ్డు పై ఎండలో బైఠాయించి నిరసన తెలిపారు. పొగాకును మద్దతు ధరలకు కొనడం లేదని, ఏవో కారణాలు చెబుతూ రిజక్ట్ చేస్తున్నారని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు చెక్కుల లోడుతో ఉన్న ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డుగా పెట్టి ఆందోళన తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న కొత్తగా వచ్చిన బెయర్ నీ మార్చాలని కోరారు. పొగాకు రైతులంతా కాకుమాను నుండి దూరాలనుండి వస్తున్నారనీ, ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. పొగాకు చెక్కులు చూసి ఇరవై చెక్కులు ఉంటే ఇరవై చెక్కులను కూడా రిజెక్ట్ చేస్తున్నారని చెప్పారు. కొంత మందికి ఆరు వేల రూపాయలను వేస్తున్నారని, బెయర్‌ని మార్చాలని కోరారు. పొగాకు గిట్టు-బాటు- ధర ఏమిటో ప్రభుత్వమే బోర్డులు పెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పై రైతులు బైఠాయించడంతో సుమారు కిలో మీటరు దూరం రెండు వైపుల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

## లిక్కర్ కేసులో కీలక పరిణామం

### ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు

విజయవాడ,సెప్టెంబర్6(సాక్ష్యం): ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ కేసులో ముగ్గురు కీలక నిందితులకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. శనివారం ఈ కేసు విచారణ జరిపిన ఏసీబీ కోర్టు ధనుంజయ్, కృష్ణమోహన్, బాలాజీ గోవిందప్పలకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. ఈ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కొన్ని గంటల్లోనే ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేసిన కోర్టు రూ.లక్ష చొప్పున 2 పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసులో మే 13న అరెస్టయిన బాలాజీ గోవిందప్పను, మే 16న ధనుంజయ్, కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు పోలీసులు. లిక్కర్ స్కాం కేసులో ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ కేసులో అరెస్టయిన నిందితుల్లో ఇప్పటివరకు నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందంటూ కేసు నమోదు కావడం ఏపీ రాజకీయాల్లో పెను సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ముమ్మరంగా దర్యాప్తు చేస్తోంది. లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఇవాళ మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది కోర్టు.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు

### నేడు చంద్రగ్రహణంతో ఆలయం మూసివేత

తిరుమల,సెప్టెంబర్6(సాక్ష్యం): తిరుమలకు భక్తులు పోటెత్తారు. శనివారం వారాంతం కావడంతో భక్తుల రద్దీ బాగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు- భక్తులతో కిటకిటలాడాయి. బయట 4 కిమీ మేర భక్తులు క్యూ లైన్లలో బారులు తీరి ఉన్నారు . ఉచిత సర్వ దర్శనం భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. -టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు 7 గంటల సమయం.... 300/ రూపాయల ప్రత్యేక దర్శనం భక్తులకు 5 గంటల సమయం పట్టింది. ఇక శుక్రవారం తిరుమల శ్రీవారిని 69 వేల 531 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 31 వేల 439 మంది భక్తులు తలనీలాలను సమర్పించుకున్నారు. సెప్టెంబర్ 5 వ తేది తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.49 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని టీ-టీ-డీ అధికారులు తెలిపారు. ఆదివారం చంద్రగ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయం మూసివేయనున్నారు. సాయంత్రం 3.30 నుంచి మరుసటిరోజు తెల్లవారుజామున అనగా సెప్టెంబర్ 8వ తారీఖు 3 గంటల వరకు ఆలయాన్ని 12గంటల పాటు- మూసివేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సోమవారం ఉదయం ఆరు గంటల వరకూ స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతించరు. ఆదివారం రోజున శ్రీవాణి టికెట్లను ఆన్ లైన్ లో తీసుకున్న భక్తులను మధ్యాహ్నం 1.30 గంటలకు దర్శనానికి అనుమతిస్తారు. సెప్టెంబర్ 7 ఆదివారం చంద్రగ్రహణం కావడంతో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలను స్వీకరించడం లేదని, ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేశామని టీటీడీ అధికారులు తెలిపారు.

## నదిలోకి దూకి యువతి ఆత్మహత్య

అనకాపల్లి,సెప్టెంబర్6(సాక్ష్యం): మునగపాక మండలం ఉమ్మలాడ వద్ద దారుణ ఘటన చోటు-చేసుకుంది. శారదా నది వంతెనపై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతి శారదా నదిలో దూకడాన్ని గమనించిన వాహన దారుడు పోలీసులకు కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లు- తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. శారదా నది వంతెనపై ఉన్న యువతి ఫోను, చెప్పులు ఆధారంగా మృతురాలు కీర్తిగా గుర్తించినట్లు- పోలీసులు తెలిపారు. అనకాపల్లిలో భారీ గణపతి ఏర్పాటు- చేసిన ఉత్సవ కమిటీ-కి చెందిన నిర్వహకుడి కుమార్తెగా పేర్కొన్నారు.

## స్మార్ట్ ఫోన్ల రాకతో లఘుచిత్రాలకు ఆదరణ

### సామాజిక స్పృహతో పాటు వినోదానికి ప్రాధాన్యం
### మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు,సెప్టెంబర్6(సాక్ష్యం): స్మార్ట్ ఫోన్లు వచ్చాక లఘు చిత్రాలకు విపరీతమైన ఆదరణ పెరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. లఘు చిత్రాలు ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నాల్గో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మీడియాతో మాట్లాడారు. నేటి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, కొత్త ఆలోచనలను వెలికి తీసేందుకు లఘుచిత్రాలు దోహదపడు తున్నాయని ఉద్ఘాటించారు. సాంకేతిక పరిజ్ఞానం తోడవడంతో ఎన్నో అద్భుత లఘు చిత్రాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. లఘు చిత్రాల ద్వారా కొత్త దర్శకులతో పాటు-, నటీనటులు తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి నరసింహారావు ఇలా ఎందరో కళాకారులు రాణించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సమాజంలో ప్రజలను చైతన్యపరిచి, సామాజిక రుగ్మతలను తొలగించేందుకు లఘు చిత్రాలు వేదికగా నిలుస్తున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు. నిడివి తక్కువ గల లఘు చిత్రాలు సమాజానికి మంచి సందేశాలు అందిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్లు వచ్చాక వీటికి విపరీతమైన ఆదరణ పెరిగింది. చిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి... ఇలా ఎందరో కళాకారులు రాణించారని నిమ్మల రామానాయుడు తెలిపారు.

## మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్

### ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసేందుకు అనుమతి

విజయవాడ,సెప్టెంబర్6(సాక్ష్యం): మద్యం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు 5 రోజులపాటు- మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. ఈరోజు సాయంత్రం రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి మిథున్ రెడ్డి విడుదల అయ్యారు. ఎంపీ మిథున్‌రెడ్డి రెగ్యులర్ బెయిల్‌పై ఎనిమిదో తేదీన విచారణ జరగనుంది. ఎంపీ మిథున్ రెడ్డికి రాజమండ్రి సెంట్రల్ జైలులో సకల మర్యాదలూ జరుగుతున్నాయి. ఆయన ఉండే జైలు గదిలో 8 ఫ్యాన్లు, జైలుకు వచ్చిన మూడో రోజు నుంచే కూలర్, మినరల్ వాటర్, మంచం, టేబుల్, కుర్చీలు, దుప్పట్లు- మార్చడానికి.. గది శుభ్రం చేయడానికి ఖైదీలు, దోమలు రాకుండా కిటికీలకు దోమ తెరలు సైతం ఏర్పాటు- చేయబడ్డాయి. కోర్టు ఆదేశాలకు మించి అధికారులు సౌకర్యాలు కల్పిస్తున్నారు. వారంలో ఆదివారం తప్ప మిగతా ఆరు రోజులు కుటుంబీకులు, స్నేహితులు, న్యాయవాదులను మిథున్ రెడ్డి కలుస్తున్నారు.

## పాక్‌లో అట్టహాసంగా వినాయక నిమజ్జనాలు

కరాచీ,సెప్టెంబర్6(సాక్ష్యం): ప్రస్తుతం దేశవ్యాప్తంగా గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఎవరి శక్తి కొలదీ వారు వినాయక మండపాలను ఏర్పాటు- చేసుకుని పూజించారు. అనంతరం వినాయక నిమజ్జనాలను కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు. మన దేశంలోనే కాదు.. పాకిస్థాన్ లో కూడా కొందరు హిందువులు వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. అంతేకాదు.. వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని కూడా పూర్తి చేశారు. పాకిస్థాన్‌లోని కరాచీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అక్కడి హిందువులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భారీ వినాయక విగ్రహాన్ని ఓ ఆటోలో పెట్టి నిమజ్జనానికి తీసుకెళ్తున్నారు ఆ సమయంలో గణపతి బొప్పా మోరియా అంటూ సాంప్రదాయ ధోల్ సంగీతానికి నాట్యం చేశారు. వారిని చూసి రోడ్డు మీద ఉన్న చాలా మంది ముస్లింలు ఆశ్చర్యపోయారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. ఈ వైరల్ వీడియోను కేవలం మూడు రోజుల్లోనే కోట్ల మంది వీక్షించారు. 14 లక్షల మందికి పైగా ఈ వీడియోను లైక్ చేసి తమ స్పందనలను తెలియజేశారు. అన్ని ధర్మాలకు చోటివ్వడం మానవ ధర్మం అని ఒకరు కామెంట్ చేశారు. పాకిస్థాన్‌లోని వినాయకుడి విగ్రహం ఎలా దొరికింది అంటూ ఒకరు ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో ఇలా చేయాలంటే చాలా ధైర్యం కావాలని మరొకరు కామెంట్ చేశారు.

## సమాజాన్ని రూపుదిద్దు శిల్పకారుడు " గురువు "




**ఖానాపురం సెప్టెంబర్ 6( సాక్ష్యం న్యూస్ ) :** అత్యంత పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి ,అలాంటి వృత్తిలో గురువు అనే వాడు సమాజాన్ని రూపుదిద్దు శిల్పకారుడు అని ఖానాపురం ఎంపీడిఓ సునిల్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖానాపురం మండల కేంద్రంలోని హైస్కూల్ లో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హజరైన ఎంపిడివో మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది బంగారు భవిష్యత్ ను అందించాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తయారు చేయాలన్నారు. ఎంఈఓ డి.శ్రీదేవి మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులలో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమకు తాము మార్పు చెంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. భావితరాల నిర్మాతలను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయుల చేతిలోనే ఉందన్నారు. విద్యార్థులకు విలువైన జ్ఞానం, మెరుగైన విద్య ఉపాధ్యాయులు అందించాలన్నారు. కార్యక్రమం ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు. అనంతరం మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు సయ్యద్ ఆరిఫ్ హుస్సెన్ , ఎస్ .శ్రీనివాస్ , డి.మల్లయ్య ,ఎం.రమాదేవి, కె.అశోక్ ,ఎ.రజిత ,ఎల్ .లింగమూర్తి ,డి.వెంకటయ్య ,జి.సారంగపాణి ,జె.భద్రు ,ఎన్ .అరుణ, పి.కళ్యాణ్ కుమార్ , జి.శ్రీనివాస్ ,పి. చంద్రమౌళి ,కె.శ్రీధర్ ,పి. విజయలను శాలువలు కప్పి షీల్డులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంప్లెంక్స్ హెచ్ ఎం ఆరీఫ్ హుస్సెన్ , కుమారస్వామి , మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్ ఎంలు , సీఆర్ పి రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం: మంత్రి కొండా సురేఖ



**వరంగల్ సెప్టెంబర్ 6 (సాక్ష్యం న్యూస్ ) :** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ తో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు రూ.4.35 కోట్ల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో సురేఖ మాట్లాడుతూ మట్టేవాడ భోగేశ్వర స్వామి దేవాలయం, దేశాయిపేట రంగనాయక స్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, గోవిందరాజుల గుట్ట వద్ద ఆంజనేయ స్వామిదేవాలయం నిర్మాణం, కాశీ విశ్వేశ్వర రంగనాయక స్వామి దేవాలయం కాశిబుగ్గ, అబ్బని కుంటలోని మహేశ్వరి దేవాలయాల అభివృద్ధి నవీకరణ పనులకు నేడు శంకుస్థాపన చేశామని, నియోజకవర్గంలోని ప్రతీ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు.భక్తులకు సౌకర్యార్థంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. తూర్పు నియోజకవర్గానికి 18 దేవాలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేశామని, అందులో భాగంగా నేడు ఆరు దేవాలయాల అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. మిగిలినఆలయాల అభివృద్ధి పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కాతీయుల కాలం నాటి చారిత్రాత్మక దేవాలయాలు వరంగల్ లో అధికంగా ఉన్నందున వాటిని పునరుద్ధరణ చేసి భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. పురావస్తు శాఖ అనుమతితో ఆయా దేవాలయాలు అభివృద్ధి చేస్తామని, దేవాదాయ శాఖకు సంబంధించిన అన్ని దేవాలయాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రామ తేజస్వి శిరీష్, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఎండోమెంట్ అధికారి సునీత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో
## హనుమాన్ నగర్ కాలనీలో అంగరంగ వైభవంగా విఘ్నేశ్వరుని నిమర్జనోత్సవం






**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జ నోత్సవం డప్పు వాయిద్యాలు కోలాటాలు మహిళా దాండియా ఆటలతో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జ నోత్సవం భక్తులు జరుపుకున్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం విగ్రహాన్ని వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టాపించి నిత్యం భజన కార్యక్రమాలు 11 రోజులపాటు పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని ఆరాధిస్తారని అన్నారు ఆ ఆది దేవుని విఘ్నేశ్వరుని అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని చల్లంగా చూడాలని కోరుకుంటున్నామని కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు

### ఆర్ఎస్ ప్లాజా కమిటీ ఆధ్వర్యంలో
## గణనాథుని నిమజ్జన శోభాయాత్ర



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 సాక్ష్యం న్యూస్ న్యూస్** భక్తులతో నవరాత్రులలో ఘనంగా పూజలందుకున్న గణనాథుడి నిమజ్జనం వేడుకలు కోలాహలంగా నిర్వహించారు,మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం తోపాటు ఊరూరా గణపతి నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో కోలాహలంగా నిర్వహించారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది.మహిళల కోలాటాలు,డప్పు చప్పుల్లతో భక్తులు బారీగా హాజరై పట్టణ వీధుల్లో ర్యాలీగా శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఆర్ సత్తి రెడ్డి మాట్లాడుతూ గణపతి నీ భక్తి శ్రద్దలతో పూజించి కోరిన కోర్కెలు తీర్చాలని, అందరూ ఆరోగ్యంగా, సుభిక్షముగా ఉండాలని, అన్ని విఘ్నాలు తొలగిపోయి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నామనన్నరు,మాకుల చెరువు దగ్గర నిమజ్జనం చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు,అంతకుముందు గణేషుడి లడ్డు వేలంపాట నిర్వహించగా 61 వేల రూపాయలకు కరుణాకర్ రెడ్డి ఝాన్సీ దంపతులు,51 వేల రూపాయలకు రావుల సుమంత్ రెడ్డి లావణ్య దంపతులు, దక్కించుకున్నారు. లక్కీ డ్రా ద్వారా గందసిరి సునీత రమేష్ గౌడ్ దంపతులు దక్కించుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆర్ సత్తి రెడ్డి, నీరంజన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి, దోమల సత్య శ్రీనివాస్, ఉడుగుల శ్రీను, కృష్ణ, భద్రీ, సాగర్, కార్తీక్, ఉపేందర్, సురేష్, సోమిరెడ్డి, రామ చంద్రయ్య,రేపల యాదయ్య, ఉపేందర్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

### శంభు లింగేశ్వర దేవాలయ విఘ్నేశ్వర
## మండప నిర్వాహకులుని ఘనంగా సన్మానించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

– సంస్కృతి పరమైన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకం
– కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శంభు లింగేశ్వర దేవాలయ విఘ్నేశ్వర మండపంలో ప్రతినిత్యం పూజలు నిర్వహిస్తున్న వినాయక మండప నిర్వాహకులు శాలువాతో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఇట్టి తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడికి తొమ్మిది రోజుల నుండి ఘనంగా భక్తి భజనలతో, ధూప దాప నైవేద్యాలతో, అలంకరణతో, క్రమశిక్షణతో సంస్కృతి బద్ధమైన కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ శంభు లింగేశ్వర మందిరం ఆలయ కమిటీ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఆ గణనాథుని యొక్క ఆశీస్సులు అందరిపై ఉంటూ దిన దిన అభివృద్ధి పథంలో ఉండాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలు ఆ గణనాథుడు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో, ఎంపీఓలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 06( సాక్ష్యం న్యూస్ )** గ్రామ పంచాయతీ కార్మికుల పై దళితులని కించపరుస్తూ బూతులు మాట్లాడిన కంగ్టి ఎంపిటిఓ, ఎంపీఓ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నారాయణఖేడ్ మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, సహాయ కార్యదర్శి గణపతి అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు కాన్షీరాం లు మాట్లాడుతూ, మంగళవారం నాడు 'గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కంగ్టి ఎంపీడివో కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా చేస్తుంటే ఎంపీడీవో -ఎంపీవో కార్మికుల దగ్గరికి వచ్చి బూతులు మాట్లాడుతూ ఎవడు ధర్నా చేయమన్నాడు దొంగనా కొడుకులు మహిళలకు లంజా లండీలు అంటూ మాట్లాడి మెట్లపై గెంటేసిన ఎంపీడీఓ ఎంపీఓ లపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిచో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ రమేష్ రామ్ లాల్ ఉన్నారు.

### కోదండ రామస్వామి
## దేవాలయంలోని గణపతి ఘనంగా శోభయాత్ర

అన్నదానం నిర్వహించిన గణపతి నిర్వహణ కమిటీ సభ్యులు




**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామ్ నగర్ కాలనీ చిన్నారులు గణపతి విగ్రహం ఏర్పాటు చేశారు. భక్తిశ్రద్ధలతో 11 రోజులు వేదమంత్రాలతో పూజారిచే పూజస్ఈలు నిర్వహించారు. శనివారం రాత్రి గణేష్ నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారుల మధ్య శోభయాత్ర ప్రశాంతంగా జరిపించారు. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పబ్బ రమేష్ గుప్తా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు రాజిపేట ఓంకార్, రాజిపేట ప్రశాంత్, దేవన బోయిన గౌతమ్, గొట్టిముక్కల హరికృష్ణ, ఉప్పల శశాంక్, రాజిపేట రాఘవేంద్ర, రుస్తుంపేట గౌతమ్, నితిన్, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై
## హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆకస్మికంగా తనిఖీ

– హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్




**సెప్టెంబర్ 06 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి రాథోడ్, డిప్యూటీ డిఎంహెచ్వో సుధీర్ రెడ్డి లతో కలిసి హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్ శనివారము ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ లో బాగంగా దావఖానలో రోగులకు అందే సేవలను,సదుపాయాలను, వసతులను చూడడంతో పాటు సేవలందించే ప్రతి విభాగానికి సంబంధించిన గదులను డ్రగ్స్ స్టోర్, డిస్పెన్సరీ, ల్యాబ్, వ్యాక్సిన్ గది ,లేబర్ గది తిరిగి పరిశీలించడం జరిగినది. అనంతరము వైద్యాధికారి డాక్టర్ కవిత మరియు డాక్టర్ రమ్య ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. కాలాలకనుగుణంగా వచ్చే వ్యాధుల గురించి సిబ్బంది ఏ విధంగా చర్యలు తీసుకోవాలనే విషయాలను క్లుప్తంగా అడిగి తెలుసుకోవడం జరిగినది.అదేవిధంగా మదర్ అండ్ చైల్డ్ న్యూట్రిషనల్ (మెటర్నటీ ) గురించి క్లుప్తంగా తెలియజేస్తూ సృష్టికి ఉన్నటువంటి గొప్పతనాన్ని వైద్య సిబ్బందితో ఉన్నటువంటి సేవలను క్లుప్తంగా సిబ్బందికి తెలిసే విధంగా వివరించడం జరిగినది. నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది. అదేవిధంగా వైద్యాధికారిని ప్రతి నెలలో జరిగే వైద్య సిబ్బంది సమావేశంలో ఇట్టి విషయాలు రివిజన్ చేయాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ కవిత మరియు డాక్టర్ రమ్య సి హెచ్ ఓ విద్యాసాగర్,సంజీవరావు డిపిఎంఓ వనకర్ రెడ్డి హెల్త్ సూపర్వైజర్ సాయి కృష్ణ, సుజాత, మంగమ్మ, భీమా నాయక్ టీబీ సూపర్వైజర్ చలపతిరావు,రఘు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న ఖేడ్‌కు రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా సమావేశం

– (ఆర్పిఐ) రాష్ట్ర అధ్యక్షులు డా గాలి వినోద్ కుమార్




**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 06( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రం లో ఈ నెల 8న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్.పి.ఐ ) ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రో. డా. గాలి వినోద్ కుమార్ హాజరవుతున్నట్లు ఉద్యమ నేత, న్యాయవాది అలిగే జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకై బహుజన వర్గాలు బీసీ, ఎస్టీ, ఎస్సి, మత మైనారిటీ, పేద వర్గాల ప్రజల కు అధికారం లో వాటా కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాధికారం అంతిమ లక్ష్యమని, అధికారం లోకి రాని జాతులు అంతరించిపోతాయని రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ కి సిద్ధపడాలని అన్నారు.ఈ సమావేశం లో ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

### సంగమేశ్వర దేవాలయ విఘ్నేశ్వర మండప అర్చకులు
## మోహన్‌రావు పంతులుని ఘనంగా సన్మానించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

– సంస్కృతి పరమైన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకం
– కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో, శ్రీ సంగమేశ్వర దేవాలయ విఘ్నేశ్వర మండపంలో ప్రతినిత్యం పూజలు నిర్వహిస్తున్న మోహన్ రావు పంతులు గారికి శాలువాతో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఇట్టి తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడికి తొమ్మిది రోజుల నుండి ఘనంగా భక్తి భజనలతో, ధూప దాప నైవేద్యాలతో, అలంకరణతో, క్రమశిక్షణతో సంస్కృతి బద్ధమైన కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ సంగమేశ్వర మందిరం ఆలయ కమిటీ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఆ గణనాథుని యొక్క ఆశీస్సులు అందరిపై ఉంటూ దిన దిన అభివృద్ధి పథంలో ఉండాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలు ఆ గణనాథుడు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు మరియు భక్తులు పాల్గొన్నారు.

### మహబూబ్ నగర్ మార్కెట్‌లోకి
## రినాల్ట్ కైగర్ టర్బో నూతన కారు విడుదల




**మహబూబ్ నగర్(సాక్ష్యం):** శనివారం మహబూబ్ నగర్ మార్కెట్ లోకి రినాల్ట్ కార్ల ఆథరైజ్డ్ డీలర్ యుక్త మోటార్స్ మహబూబ్ నగర్ షోరూం నందు కొత్త రినాల్ట్ కైగర్ టర్బో నూతన కారును కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్ మాధురీ ట్రెండ్ గ్రూప్ ఇడి గట్టు శ్రీహర్షిత్ రెడ్డి తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన టర్బో మరియు ఎనర్జీ ఇంజన్ కలిగిన ఈ కారు సరికొత్త భద్రతా ప్రమాణాలతో 6 ఎయిర్ బ్యాగ్స్, క్రూజ్ కంట్రోల్ సిస్టమ్ కలిగి గ్రామీణ రహదారులకు అనుకూలంగా గ్రౌండ్ క్లియరెన్స్ కలిగి, మల్టీ వ్యూ కెమరా, ఆటో హెడ్ ల్యాంప్, రెయిన్ సెన్సింగ్ వైపర్స్, 40.64 సెం.మీ. డైమండ్ కట్ అలాయ్ వీల్స్ తో 6 రంగుల్లో, పెట్రోల్ వెర్షన్ తో 20.38 కి.మీ. మైలేజ్ ఇస్తుందని తెలిపారు. ఎక్స్ షోరూం ధర రూ. 6.29 లక్షలు వున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ రమేశ్, సర్వీస్ మేనేజర్ సందీప్ మరియు కస్టమర్లు సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిని జోడేద్దుల వలె ముందుకు తీసుకు వెళతున్నాం..!

- గత పాలకులు రాష్ట్రం పై 8.19 లక్షల కోట్ల అప్పులు మిగిలిపోయారు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతున్నాం..!
- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం
- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఇందిరమ్మ ఇంటి మంజూరులో గత పాలకుల మాదిరి ముఖం చూసి బొట్టు పెట్టలేదు
- పార్టీలకతీతంగా అర్హులైన వారికి పారదర్శకంగా ఇళ్ళు మంజూరు చేయడం జరిగింది
- రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి







**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 సాక్ష్యం న్యూస్** గత పాలకులు 10 సంవత్సరాల్లో 8.19 లక్షల కోట్ల అప్పు భారం చేసి వెళ్లినప్పటికీ ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీను నెరవేర్చుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం పైన ఇన్ని అప్పులు ఉన్నా ప్రతి నెల చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండరు, రూ. 21 వేల కోట్లతో రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణ మాఫీ, గత ప్రభుత్వం సంవత్సరానికి ఎకరాకు 10 వేల చొప్పున రైతు భరోసా ఇస్తే ఈ ప్రభుత్వం 12 వేల చొప్పున ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని అంటే ఈ ప్రభుత్వం రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు పాత రేషన్ కార్డుల్లో పెళ్ళైన, పుట్టిన వారి పేర్లు కొత్తగా చేర్చడం జరిగిందన్నారు. గత పాలకులు పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదని, కనీసం సంవత్సరానికి 2 లక్షల ఇల్లు కట్టిన ఐదు సంవత్సరాల్లో 10 లక్షల ఇళ్లు కట్టేవారని కానీ వారికి పేదల సంక్షేమం కంటే కమిషన్లే ముఖ్యమని కాళేశ్వరం కట్టారని దుయ్యబట్టారు. ప్రజాపాలనలో తొలి విడతగా రూ. 22,500 కోట్ల నిధులతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. మరో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ఏ స్థాయిలో ఉందో చూసి వెంటనే లబ్ధిదారుని ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో కలెక్టర్ ఆదర్శ్ సురభి చాలా బాగా పనిచేస్తున్నారని అభినందించారు. బాగా పని చేసే అధికారులను అక్కున చేర్చుకుంటామని, దురుద్దేశ్యపూర్వకంగా పనిచేసే అధికారులను చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని రైతులకు భూ భారతి చట్టం ద్వారా తమ భూములకు భరోసా కల్పించామని తెలియజేశారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత పాలకుల ముందు ప్రభుత్వాలు నడిపిన పాలకులు 70 వేల కోట్ల రుణాలు చేస్తే గత పాలకులు 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టిపోయారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని ప్రజలకు మాట ఇచ్చి వందలో ఒకరిద్దరి మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరయిన వారందరూ త్వరగా ఇళ్ళు కట్టుకోవాలని సూచించారు. అదే విధంగా పాల్గొన్న రాష్ట్ర పశు సంవర్ధక డైరీ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబం స్వంత ఇల్లు లేదని బాధపడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామనీ చెప్పారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని ఇందుకోసం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5.00 లక్షల చొప్పున రూ. 22,500 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇంటి మంజూరులో గత పాలకుల మాదిరి ముఖం చూసి బొట్టు పెట్టలేదని, పార్టీలకతీతంగా అర్హులైన వారికి పారదర్శకంగా ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి స్వయంగా ఫోన్ చేసి మీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు ఆలస్యం అవుతుందని అడుగువున్నారని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజక వర్గంలో తూడి మేఘా రెడ్డిని గెలిపిస్తే వనపర్తి నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటా అని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం నియోజక అభివృద్ధి కొరకు ఇప్పటికే రూ. 1000 కోట్లు ఒకసారి మరోసారి 280 కోట్లు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. అభివృద్ధి పరంగా రాష్ట్రంలో పాలేరు నియోజకవర్గం తర్వాత అంతటి ప్రాధాన్యత వనపర్తి నియోజకవర్గానికి కల్పించాలని మంత్రిని కోరారు. ప్రాంతంలో గిరిజనులు అధికంగా ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు అదనంగా మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 6,127 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిలో 3565 ఇళ్లకు మార్క్ అవుట్ ఇవ్వగా నేటి వరకు 180 చెత్తు లెవెల్ పూర్తి అయ్యాయని, 150 ఇళ్లు రూఫ్ లెవెల్, 1220 బేస్మెంట్ లెవెల్ పూర్తి అయి మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. మంగంపల్లిలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు బట్టలు పెట్టగా స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి వ్యక్తిగతంగా లబ్ధిదారులకు బట్టలు పెట్టారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమంలో దుర్గంధ విలాయతాండం

- సమస్యల వలయానికి కేరాఫ్ సాంఘిక సంక్షేమ గురుకులం
- ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన డార్మెట్రిలో అన్ని సమస్యలే
- పట్టించుకోని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులని విమర్శలు
- ఉత్తీర్ణతలో వంద సాధిస్తున్న విద్యార్థులు




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 6 సాక్ష్యం న్యూస్** తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో దరిద్రపు రేఖకు దిగువన ఉన్న, తాడిత పీడిత వర్గాల విద్యార్థులు ఉత్తీర్ణత శాతం లో వంద కు వంద సాధిస్తున్న నేడు గురుకులాలు మౌలికసమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతూ.. విద్యార్థుల పట్ల శాపంగా మారాయి. ఇదిలా ఉండగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో ఐదో తరగతి నుండి ఇంటర్ వరకు కొనసాగుతున్న గురుకులంలో అన్ని సమస్యలే..? గత పది సంవత్సరాల క్రితం ఎస్సీ ఎస్సీ నిధుల కింద డార్మెటరీ కోసం ఐదు కోట్ల 80 లక్షల రూపాయలు పైచిలుకలు వేచించి నిర్మించిన.. పైన పటారం లోనాలటారం చందస్తంగా గురుకులంలో నేడు ఏడు మాసాల నుంచి. మెయింటెనెన్స్ బిల్లులు రాక మౌలిక వసతులైన బాత్రూం లకు డోర్లు లేక నీళ్ల నల్లాలు లేక ప్లంబింగ్ వసతులు లేక గురుకులంలో ఎక్కడపడితే అక్కడ..? అపరిశుభ్రత కొట్టుమిట్టాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శాపంగా మారిన.. సంబంధిత అధికారులు గానీ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. కాగా డార్మెటరీ లోని 60 స్నానపు గదులకు 60 మరుగుదొడ్లకు నల్లాల కలెక్షన్లు లేక డోర్స్ లేక అపరిశుభ్రంగా మారి.. దుర్భంధం వెదజల్లుతున్న నేపథ్యంలో..విద్యార్థులకు విష జ్వరాలు ప్రబలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. సంబంధిత సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు కానీ జిల్లా కలెక్టర్ అయ్యా స్పందించి చర్యలు చేపట్టాలి అనే విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**మౌలిక వసతులు లేక నరకం అనుభవిస్తున్నాం విద్యార్థులు**

అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో కనీస మౌలిక వసతులైన బాత్రూంలో మరుగుదొడ్లలో డోర్స్ లేక నల్లాలు లేక సానిటరీ సిబ్బంది విభాగం లేక శుభ్రం చేయక దుర్గంధం వెదజల్లుతూ.. విష జ్వరాలు బారిన పడుతున్న నేపథ్యం లో కూడా ఉన్నత అధికారులు శుభ్రతపై పట్టించుకోక పోవడంతో రోజువారి దినచర్యలో భాగంగా నరకయాతన పడుతున్నామని విద్యార్థులు ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధితో వాపోయారు.






**తమ పిల్లల ఆరోగ్యానికి భరోసా ఏది**

తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో.. తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలో కాకుండా ఉజ్వల భవిష్యత్తు ఉండాలని చదువుతో ఉన్నత శిఖరాలకు.అధిరోహించాలనినెపంతో.. తమ పిల్లలను ప్రభుత్వ గురుకులాలపై విశ్వసించి గురుకులాల్లో చదివిస్తే ఇక్కడ పరిస్థితి చాల దుర్భరమైన పరిస్థితి తమ పిల్లలు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కనీస మౌలిక వసతులు కరువైతే.. తమ పిల్లలు చదువుపై శ్రద్ధ ఎలా వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు..

**మెయింటెనెన్స్ బిల్లులు రాక సమస్యలు డి బాలస్వామి ఇంచార్జ్ ప్రిన్సిపాల్**

సాంఘిక సంక్షేమ గురుకులంలో విద్యార్థులు స్నానపు గదులకు మురుగుదొడ్లకు డోర్లు లేక ప్లంబింగ్ సమస్యతో పాటు డార్మెటరీలో కిటికీలు లేక విద్యార్థులు బాధపడుతున్న మాట వాస్తవమేనని ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ప్రిన్సిపల్ బాలస్వామి పేర్కొన్నారు. త్వరలోనే మెయింటెనెన్స్ పనుల కు గాను 38 లక్షల రూపాయల తో టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రిన్సిపల్ డి బాలస్వామి వివరణలో పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి వ్రతం




**మల్దకల్ సెప్టెంబర్ 06 సాక్ష్యం న్యూస్ :** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిమద్యాంతరహితుడు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వయంభుగా వెలసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి వ్రతం శనివారం ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏటా శ్రీ అనంతపద్మనాభ స్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. ఉదయం శ్రీ తిమ్మప్ప స్వామికి పంచామృత అభిషేకం అనంతరం శ్రీ అనంతపద్మనాభ స్వామి వ్రతం తోర పూజ,మంగళ హారతులు నిర్వహించారు.ఆలయ అర్చకులు మధుసూదన్ చారి,రమేష్,రవి, శేషదాశ వంశీయులు దిరేంద్ర దాస్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్వారీ అరవింద రావు,చంద్ర శేఖర్ రావు,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఘనంగా స్వాగతం
## పలికిన సోమనాద్రి పోతురాజు వారి బృందం



**అలంపూర్ డివిజన్ సాక్ష్యం న్యూస్ సెప్టెంబర్ 06:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిన తరుణంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తుండగా ఎర్రవల్లి చౌరస్తాలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి వారి బృందం ఘన స్వాగతం పలికారు.

## ముగిసిన అఖండ దీపారాధన..



**దేవరకద్ర సెప్టెంబర్ 6 సాక్ష్యం న్యూస్** మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయంలో శనివారం అఖండ దీపారాధన కార్యక్రమం ముగిసినది. శ్రావణమాసంలో ఆలయంలో 41వ పాటు అఖండ దీపారాధన ఏర్పాటు చేయడం జరిగింది. 41 రోజులు పూర్తికావడంతో ఉదయము అర్చకులు మంగళ వాయిద్యంతో ఊరేగింపుగా భజన కీర్తనలతో ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అఖండ దీపారాధన కార్యక్రమాన్ని ముగించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, పాలక మండలి సభ్యులు భజన బృందం సభ్యులు అర్చకులు నాగరాజు నాగభూషణం ఆలయ సిబ్బంది వారు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది




**దేవరకద్ర,సెప్టెంబర్ 6 సాక్ష్యం న్యూస్** నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలోని బి.బి.కే. యం.డి.ఏ.వి. పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఎల్. కే. జీ. యూ.కే.జీ. ఫస్ట్. క్లాస్ విద్యార్థులు కలిసి ఉపాధ్యాయురాలయిన ఫర్హీన్ బేగం కు శాల్వా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే వారి లక్ష్యంగా పనిచేస్తున్నారని, ఉపాధ్యాయులు కేవలం విద్యావేత్తలు మాత్రమే కాదు, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు మరియు ప్రేరణలు కూడా అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## సరితకు జన్మదిన
## శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు




**గద్వాల సాక్ష్యం న్యూస్ సెప్టెంబర్ 06:** జోగులంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత జన్మదినం సందర్భంగా సరిత క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహా నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్యకార,క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గద్వాలకు చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్,యువజన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆసియా కప్‌లో భారత్ రికార్డులు

## ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి..

2025 ఆసియా కప్‌కు సమయం దగ్గరపడుతోంది. మరో మూడు రోజుల్లోనే ఈ మినీ టోర్నమెంట్‌కు తెర లేవనుంది. దుబాయ్ వేదికగా టీ20 ఫార్మాట్‌లో టోర్నీ జరగనుంది. సెప్టెంబర్ 09న ప్రారంభమై, ఇదే నెల 28న ముగుస్తుంది. అయితే 1984లో ప్రారంభమైన ఈ టోర్నీ సక్సెస్‌ఫుల్‌గా 16ఎడిషన్లు పూర్తి చేసుకుంది. ఇక 17వ ఎడిషన్‌కు సర్వం సిద్ధమైంది. ఈ టోర్నీలో భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగనుంది. అయితే మినీ వరల్డ్‌కప్‌గా పిలుచుకునే ఈ ఆసియా కప్‌లో భారత్‌దే పూర్తి డామినేషన్ ఉంది. ఈ టోర్నీ ప్రారంభం నుంచి చివరి ఎడిషన్ (2023) దాకా అనేకసార్లు టీమ్ఇండియా ఆధిపత్యం ప్రదర్శించింది. గడిచిన కొన్నేళ్లలో అనేక రికార్డులు నెలకొల్పింది. ఆయా రికార్డులు ఇప్పటివరకు అసలు బ్రేక్ అవ్వలేదు.ఆసియా కప్‌లో భారత్ అత్యధిక సార్లు ఛాంపియన్‌గా నిలిచిన జట్టుగా కొనసాగుతోంది. హిస్టరీలో ఏకంగా 11సార్లు ఫైనల్‌కు చేరిన భారత్, ఇప్పటివరకు ఎనిమిదిసార్లు టైటిల్ నెగ్గింది. మరే ఇతర జట్టు కూడా ఇన్నిసార్లు ఛాంపియన్‌గా నిలవలేదు. భారత్ తర్వాత అత్యధికంగా శ్రీలంక ఆరుసార్లు టైటిల్ సాధించింది. ఇక ఈసారి కూడా టీమ్ఇండియా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. 16ఎడిషన్ల ఆసియా కప్ చరిత్రలో ఈ టైటిల్‌ను వరుసగా మూడుసార్లు గెలుచుకున్న రికార్డు భారత్ పేరిటే ఉంది.

టీమ్ఇండియా 1988, 1991, 1995 ఎడిషన్లలో వరుసగా మూడుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది.




2004, 2008 వరుసగా రెండుసార్లు శ్రీలంక టైటిల్ నెగ్గింది. కానీ హ్యాట్రిక్ కొట్టలేకపోయింది. టీమ్ఇండియా కూడా 2016, 2018లో రెండుసార్లు గెలిచింది. కానీ, 2022 లో ఓడిపోవడంతో రెండోసారి హ్యాట్రిక్ కొట్టే ఛాన్స్ మిస్ అయ్యింది. ఈ టోర్నీ ఫైనల్‌లో అతి తక్కువ బంతుల్లోనే మ్యాచ్ నెగ్గిన ఘనత టీమ్ఇండియాది. 2023 ఎడిషన్ టోర్నీలో భారత్ ఈ ఫీట్ నమోదు చేసింది. ఇందులో శ్రీలంకను ఎదుర్కొన్న భారత్ కేవలం 37 బంతుల్లోనే (6.1 ఓవర్లు) వికెట్ కోల్పోకుండా నెగ్గింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 15.2 ఓవర్లలోనే 50 పరుగులకే ఆలౌటైంది. మహ్మద్ సిరాజ్ 6, హార్దిక్ పాండ్య 3, జస్ప్రీత్ బుమ్రా 1 వికెట్ పడగొట్టారు. అనంతరం ఈ టార్గెట్‌ను భారత్ 6.1 ఓవర్లలోనే ఛేదించింది.

ఆసియా కప్ ఇప్పటివరకు వన్డే, టీ20 ఫార్మాట్‌లో జరిగింది. అయితే ఈ టోర్నీలో అత్యధిక సిక్స్‌లు బాదిన రికార్డు టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉంది. ఆసియా కప్‌లో రోహిత్ మొత్తం 37 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 40 సిక్స్‌లు బాదాడు. అందులో వన్డేల్లో 28, టీ20 ఫార్మాట్‌లో 12 సిక్స్‌లు ఉన్నాయి. టోర్నీ హిస్టరీలో పరుగులు పరంగా భారీ విజయం సాధించింది కూడా టీమ్ఇండియానే. 2008 ఎడిషన్‌లో హాంకాంగ్‌పై భారత్ 256 పరుగుల తేడాతో ఓడించి చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీ చరిత్రలో ఇదే అతిపెద్ద విజయం. ఈ రికార్డు ఇప్పటికీ భారత్ పేరిటే ఉంది.

## చరిత్ర సృష్టించడానికి అర్ష్‌దీప్ సింగ్ రెడీ

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ప్రారంభమవుతుంది. భారత జట్టు తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న ఆతిథ్య జట్టుతో ఆడనుంది. ఈ టోర్నమెంట్‌లో పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌పై అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే అతను టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఒక ముఖ్యమైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. ఇప్పటికే 99 వికెట్లు తీసిన అర్ష్‌దీప్.. మరో ఒక వికెట్ సాధిస్తే, ఈ ఫార్మాట్‌లో 100 వికెట్లు తీసిన మొదటి భారతీయ బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.ప్రస్తుతం భారత టీ20ఐ వికెట్ల చార్ట్‌లో అర్ష్‌దీప్ సింగ్ తర్వాత యుజ్వేంద్ర చాహల్ 96 వికెట్లతో, హార్దిక్ పాండ్యా (94), జస్ప్రీత్ బుమ్రా (89) ఉన్నారు. మూడు అంకెల మార్క్‌ను చేరుకోవడం ద్వారా అర్ష్‌దీప్.. భారత బౌలింగ్ చార్ట్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంటాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ ఫాస్ట్ బౌలర్‌కు మరో అరుదైన రికార్డు సాధించే అవకాశం కూడా ఉంది. ఈ ఆసియా



కప్‌లో అతను 100 వికెట్ల మార్క్‌ను చేరుకుంటే, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన అత్యంత వేగవంతమైన పేసర్‌గా నిలుస్తాడు. ప్రపంచవ్యాప్తంగా రషీద్ ఖాన్ (అఫ్గానిస్థాన్), సందీప్ లమిచానే (నేపాల్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే అతని కంటే ముందు ఈ ఘనత సాధించారు. అర్ష్‌దీప్ ఈ ఘనత సాధించిన నాల్గవ ఫాస్ట్ బౌలర్‌గా నిలుస్తాడు. అర్ష్‌దీప్ అరంగేట్రం చేసినప్పటి నుంచి, అతను ముఖ్యమైన సందర్భాలలో టీమ్ ఇండియాకు ప్రధాన బౌలర్‌గా నిలిచాడు. అతను ఆడిన 63 టీ20ఐ మ్యాచ్‌లలో 18.3 సగటుతో 99 వికెట్లు తీసుకున్నాడు. మ్యాచ్ ఆరంభంలో, డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయగల అతని కెపాసిటీ అతన్ని భారత జట్టుకు చాలా ముఖ్యమైన ఆస్తిగా మార్చింది. ఈ ఆసియా కప్‌లో ముఖ్యంగా సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో జరిగే బ్లాక్‌బస్టర్ మ్యాచ్ వంటి హై-ప్రెజర్ మ్యాచ్‌లు ఉండనున్నాయి. అర్ష్‌దీప్ చరిత్ర సృష్టించి భారత క్రికెట్‌కు మరో అద్భుతమైన అధ్యాయాన్ని జోడిస్తాడేమోనని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## వరుసగా మూడోసారి ఫైనల్‌కు దూసుకెళ్లిన అల్కరాస్

2025 యూఎస్ ఓపెన్‌లో టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ పోరాటం ముగిసింది. తాజాగా జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్‌లో ప్రపంచ నంబర్ 2 కార్లోస్ అల్కరాస్‌ను ఢీ కొట్టిన జకోవిచ్ 6-4, 7-6 (4), 6-2 తేడాతో ఓడిపోయాడు. దీంతో జకోవిచ్ యూఎస్ ఓపెన్ నుంచి నిష్క్రమించాడు. అసాధారణ పోరాటంతో మ్యాచ్‌లో నెగ్గిన అల్కరాస్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. కాగా, అల్కరాస్‌కు ఇది వరుసగా మూడో గ్రాండ్ స్లామ్ ఫైనల్ కావడం విశేషం. ఈ సెమీస్‌లో 22 ఏళ్ల అల్కరాస్ పూర్తి ఆధిపత్యం సాధించాడు. తొలి సెట్‌లోనే జకోవిచ్‌ను 6- 4తేడాతో ఓడించి లీడ్‌లోకి దూసుకెళ్లాడు. ఇక రెండో సెట్‌లో ఇద్దరూ నువ్వా నేనా అన్నట్లు సాగింది. ఈ సెట్‌లో జకోవిచ్ బాగా పోరాడాడు. అల్కరాస్‌కు అంత ఈజీగా ఇవ్వలేదు. దీంతో గేమ్ టై బ్రేక్‌కు వెళ్లింది. అయినప్పటికీ పట్టు వదలని అల్కరాస్ ఈ సెట్‌నూ 7-6 (7/4) తో గెలుచుకున్నాడు. రెండో సెట్ హోరాహోరీగా సాగగా, మూడో సెట్ మాత్రం వన్‌సైడ్‌గా సాగిపోయింది. తొలి రెండు సెట్లలో ఉన్న అదే జోరును అల్కరాస్ కొనసాగించాడు. దీంతో ఆఖరి సెట్‌లో అతడికి జకోవిచ్ నుంచి ఎలాంటి పోటీ ఎదురుకాలేదు. ఈ సెట్‌ను అల్కరాజ్ 6-2 తేడాతో ఈజీగా గెలుచుకొని, ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. కాగా, అల్కరాస్ ఈ ఫైనల్‌లో స్థానం సాధించిన తొలి ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే ఫైనల్‌లో జనిక్ సినర్‌తో అల్కరాజ్ తలపడనున్నాడు. మరోవైపు, పురుషుల సింగిల్స్‌లో రెండో సెమీస్‌లో జనిక్ సినర్ (ఇటలీ)- ఫెలిక్స్ (కెనడా) పోటీపడ్డారు. ఈ మ్యాచ్‌లో జనిక్ సినర్ అద్భుత విజయం నమోదు చేశాడు. అతడు ఫెలిక్స్‌పై 6-1, 3-6, 6-3, 6-4 తేడాతో విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో తొలి సెట్ నెగ్గిన సినర్, రెండో సెట్‌లో తడబడ్డాడు. ఈ రౌండ్‌లో ఫెలిక్స్ 3-6తో నెగ్గాడు. ఆ తర్వాత రెండు వరుస సెట్లలో సినర్ అధిక్యం ప్రదర్శించాడు. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా రెచ్చిపోయాడు. ఫలితంగా చివరి రెండు సెట్లను 6-3, 6-4 తేడాతో గెలుచుకున్నాడు. దీంతో ఫైనల్‌కు అర్హత సాధించాడు. అతడు అల్కరాస్‌తో టైటిల్ పోరులో ఆడనున్నాడు. ఈ ప్రతిష్ఠాత్మకమైన ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 07న జరగనుంది.కాగా, ఈ మ్యాచ్‌కు ముందు జకోవిచ్ అరుదైన ఘనత సాధించాడు. 38ఏళ్ల వయసులో 14వసారి యూఎస్ ఓపెన్ సెమీస్‌కు అర్హత సాధించాడు. ఈ క్రమంలో అత్యధికసార్లు ఈ ఘనత సాధించిన జిమ్మీ కానర్స్ (14) రికార్డును సమం చేశాడు. దీంతోపాటు ఒకే కేలండర్ ఇయర్‌లో నాలుగు గ్రాండ్‌స్లామ్స్ సెమీస్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన ప్లేయర్‌గానూ జకోవిచ్ రికార్డు కొట్టాడు. ఒకే కేలండర్ ఇయర్‌లో నాలుగు గ్రాండ్‌స్లామ్స్ సెమీస్ ఫైనల్స్‌కు అర్హత సాధించడం జకోవిచ్‌కు ఇది ఏడోసారి. అయితే ఈ ఘనత సాధించిన అత్యంత పెద్ద వయస్కుడు జకోవిచ్ కావడం విశేషం. ఈ ఘనత సాధించిన నాటికి జకోవిచ్ వయసు 38 ఏళ్ల 94 రోజులు.




## రాస్ టేలర్ సంచలన నిర్ణయం..

### రిటైర్‌మెంట్ వెనక్కి..

న్యూజిలాండ్ దిగ్గజ ఆటగాడు రాస్ టేలర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు 2021 డిసెంబర్ 30న వీడ్కోలు పలికిన టేలర్ తాజాగా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నాడు. అయితే.. ఈ సారి అతడు న్యూజిలాండ్ తరుపున ఆడడం లేదు. సయోవా అనే పసికూన జట్టు తరుపున బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా టేలర్ వెల్లడించాడు 'రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నాను. సయోటా జట్టుకు ప్రాతినిధ్యం వహించబోతున్నందుకు ఎంతో గర్వపడుతున్నా. ఇదొక గొప్ప పునరాగమనంగా మారుతుందని ఆశిస్తున్నాను. నా వారసత్వం, సంస్కృతి తరుపున ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవం. జట్టుతో కలిసి నా అనుభవాలను పంచుకుంటా.' అని 41 ఏళ్ల టేలర్ శుక్రవారం తెలిపాడు. వెల్లింగ్‌టన్‌కు చెందిన రాస్ టేలర్ 2006లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగ్రేటం చేశాడు. కివీస్ తరుపున 112 టెస్టులు, 236 వన్డేలు, 102 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 44.7 సగటుతో 7683 పరుగులు చేశాడు. ఇందులో 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక వన్డేల్లో 47.5 సగటుతో 8607 పరుగులు చేశాడు. ఇందులో 21 శతకాలు, 51 అర్ధశతకాలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 26.1 సగటుతో 1909 పరుగులు సాధించాడు. ఇందులో ఏడు అర్ధశతకాలు ఉన్నాయి. టేలర్ 2008 నుంచి 2014 వరకు ఐపీఎల్ ఆడాడు. 55 మ్యాచ్‌ల్లో 25.4 సగటుతో 1017 పరుగులు సాధించాడు. ఇందులో మూడు అర్ధశతకాలు ఉన్నాయి. రాస్ టేలర్ తల్లి సయోవా మూలాలు కలిగి ఉంది. ఆమె వారసత్వంతోనే టేలర్ కు సమోవా పాస్‌పోర్టు కూడా వచ్చింది. అంతర్జాతీయ నిబంధనల ప్రకారం అతడు మరో జట్టు తరుపున ఆడేందుకు నిరీక్షించాల్సిన మూడేళ్ల సమయం పూర్తైంది. 2026లో టీ20 ప్రపంచకప్ టోర్నీ జరగనుంది. ఈ టోర్నీకి సయోవా అర్హత సాధించాలంటే క్వాలిఫయర్స్ టోర్నీ ఆడాల్సి ఉంటుంది. ఆసియా-పసిఫిక్ రీజియన్ తరుపున క్వాలిఫయర్‌లో సమోవా అద్భుత ప్రదర్శన చేయాల్సి ఉంటుంది.



## యాంకర్ యేషా సాగర్‌తో రింకూ సింగ్ ముచ్చట్లు

రింకు సింగ్ ఆసియా కప్ కోసం దుబాయ్ చేరుకున్నాడు. కానీ, అక్కడికి వెళ్లే ముందు, ఈ సిక్సర్ కింగ్ యూపీ టీ20 లీగ్‌లో మీరట్ మావెరిక్స్ జట్టు తరపున ఆడుతున్నాడు. అక్కడ అతని ప్రదర్శన అద్భుతంగా ఉంది. అయితే, మొదటి క్వాలిఫయర్ మ్యాచ్‌లో, అతని జట్టు కాశీ రుద్రాస్ చేతిలో 5 పరుగుల తేడాతో ఓడిపోయింది. రింకు సింగ్ జట్టును గెలిపించడానికి తీవ్రంగా ప్రయత్నించాడు. అతను 23 బంతుల్లో 40 పరుగులు కూడా చేశాడు. కానీ చివరి ఓవర్‌లో అతని వికెట్‌తో మీరట్ మ్యాచ్ ఓడిపోయింది. మ్యాచ్ ముగిసిన తర్వాత, యూపీ టీ20 లీగ్ యాంకర్ యేషా సాగర్ రింకు సింగ్‌తో మాట్లాడింది. ఈ సమయంలో భారత ఆటగాడు అద్భుతమైన సమాధానం ఇచ్చాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఓటమి తర్వాత యేషా సాగర్ రింకు సింగ్‌తో మాట్లాడింది. దీనిపై రింకూ మాట్లాడుతూ, 'మేం మిడిల్ ఓవర్లలో బ్యాటింగ్ చేయడంలో విఫలమయ్యాం. నేను బ్యాటింగ్ చేయడానికి వెళ్ళినప్పుడు, ప్రతి బంతిని బౌండరీ తరలించాల్సి వచ్చింది. కానీ, అదృష్టం మాతో లేదు. పవర్ ప్లేలో బ్యాటర్స్ విఫలమయ్యారు. లేదంటే, మేం మ్యాచ్ గెలవగలిగేవాళ్ళం' అంటూ తెలిపాడు. ఆ తర్వాత యేషా సాగర్ 'మీరు ఇంకా ఫైనల్‌కు చేరుకోవచ్చు, ఫైనల్‌లో మీరు ఏ జట్టుతో తలపడాలని కోరుకుంటున్నారు' అంటూ ప్రశ్నించింది. దీనిపై రింకు సింగ్ మాట్లాడుతూ, 'నాకు తెలియదు, ఇది నా చివరి మ్యాచ్, నేను ఆసియా కప్ కోసం దుబాయ్ వెళ్తున్నాను. మన జట్టు ఉద్దేశ్యంతో ఆడి ఫైనల్‌కు చేరుకున్న తర్వాత గెలవాలని నేను చెప్పాలనుకుంటున్నాను' అంటూ ముగించాడు. రింకు సింగ్ యూపీ టీ20 లీగ్‌లో అద్భుతంగా రాణించాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ 9 ఇన్నింగ్స్‌లలో 62 సగటుతో 372 పరుగులు చేశాడు. రింకు స్ట్రైక్ రేట్ 180కి దగ్గరగా ఉంది. అతను 24 సిక్సర్లు, 26 ఫోర్లు కొట్టాడు. రింకు కోసం, ఈ టోర్నమెంట్ ఆసియా కప్‌కు సన్నాహకంగా ఉంది. ఈ గణాంకాలను బట్టి అతని బ్యాట్ ఫామ్‌లో ఉన్నాడని స్పష్టమవుతుంది. అయితే, రింకు సింగ్‌కు ఆసియా కప్‌లో ఆడే అవకాశం లభిస్తుందా లేదా అనేది పెద్ద ప్రశ్న. రింకు సింగ్ ఫినిషర్ పాత్రలో ఉన్నాడు. అతనితో పాటు, శివమ్ దూబే, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్ళు ఇప్పటికే ఈ స్థానంలో పోటీగా ఉన్నారు. ఇది మాత్రమే కాదు, ఈ ఆటగాళ్ళు కూడా బౌలింగ్ చేస్తారు. కాబట్టి అలాంటి పరిస్థితిలో రింకుకు అవకాశం లభించడం కష్టంగా అనిపిస్తుంది.

## టీమిండియా జెర్సీలపై 80% తగ్గింపు

టీమిండియా అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్. అడిడాస్ సంస్థ అధికారిక భారత క్రికెట్ జట్టు జెర్సీలపై భారీగా ధరలు తగ్గించింది. ఏకంగా 80% వరకు డిస్కౌంట్లు అందిస్తోంది. 2023 నుంచి భారత క్రికెట్ జట్టుకు కిట్ స్పాన్సర్‌గా ఉన్న అడిడాస్, ఇప్పటి వరకు అభిమానులకు జెర్సీలు, ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయించింది. కానీ ఇప్పుడు చాలా తక్కువ ధరకే అధికారిక అడిడాస్ టీమ్ ఇండియా క్రికెట్ గేర్‌ను సొంతం చేసుకోవడానికి మంచి అవకాశం లభించింది.డిస్కౌంట్‌తో అమ్ముతున్న జెర్సీలపై డ్రీమ్11 లోగో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో డ్రీమ్11 టీమ్ ఇండియాకు లీడ్ స్పాన్సర్‌గా ఉండేది. అయితే, భారతదేశంలో రియల్-మనీ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై కొత్త చట్టాల వల్ల, బీసీసీఐతో దాని ఒప్పందం ముగిసింది. ఇప్పుడు బీసీసీఐ నేషనల్ టీమ్ లీడ్ స్పాన్సర్ హక్కుల కోసం కొత్తగా అప్లికేషన్లను స్వీకరిస్తోంది. దీంతో డ్రీమ్11 లోగో ఉన్న జెర్సీలను అడిడాస్ భారీ డిస్కౌంట్‌లతో అమ్ముతోంది.



# మిరాయ్' అనుకున్నదానికంటే అద్భుతంగా వచ్చింది

## ఇది మన రూటెడ్ యాక్షన్ అడ్వెంచర్. తప్పకుండా ఆడియన్స్ కనెక్ట్ అవుతారు: డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని

**సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.**

**మిరాయ్ స్టోరీ ఐడియా ఎప్పుడు జనరేట్ అయింది? మిరాయ్ కథ ఎలా వుండబోతోంది ?**

–ఏడేళ్ల క్రితమే ఈ ఐడియా పుట్టింది. ఈ ఆలోచనకి ఇతిహాసాలని ఎలా ముడి పెట్టొచ్చనే ప్రాసెస్ కి చాలా టైం పట్టింది.

–చిన్నప్పటి నుంచి పురాణ ఇతిహాసాలను గురించి విన్న కథలు, పాషనేటింగ్ ఎలిమెంట్స్ తో మిరాయ్ ని డెవలప్ చేయడం జరిగింది. ఇది మన రూటేడ్ కథలా వుంటుంది. ఆడియన్స్ అందరూ తప్పకుండా కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాను. ఆడియన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఉంటుంది.

–అశోకుని వద్ద తొమ్మిది గ్రంధాలు ఉన్నాయనే ఒక మిత్ వుంది. ఆ తొమ్మిది పుస్తకాలు దుష్టుల బారిన పడితే, వాటిని మన ఇతిహాసాలు ఆధారంగా ఎలా కాపాడవచ్చనేది మిరాయ్ ఐడియా. ఏదైనా సమస్య వచ్చినప్పుడు దానికి పరిష్కారం ఇతిహాసాల్లో పురాణాల్లో వుందనే నమ్మకంతో చేసిన కథ. ఈ కథని యాక్షన్ అడ్వంచర్ గా ట్రీట్ చేశాం. ఇది కంప్లీట్ గా ఫిక్షనల్. ఈ కథ దాదాపు ప్రజెంట్ లోనే జరుగుతుంది.

**మీరు డీవోపీ కావడం వలనే ఇంత పెద్ద కాన్వాస్ లో చేయగలిగారా?**

–ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు యాంబిషన్ పెద్దదని తెలుసు. ఈ సినిమా చేసిన ప్రాసస్ డిఫరెంట్. నటీనటులందరినీ రియల్ లోకేషన్స్ లోకి తీసుకెళ్ళాం. మంచు పర్వతాల్లో , ఎడారుల్లో, అడవుల్లో .. అన్నిట్లో రియల్ గా చేశాం. మొత్తం షూటింగ్ లో ఒక్క సీనియర్ యాక్టర్ కి కూడా కార్వాన్ లేదు. వారి సపోర్ట్ వలన ఈ సినిమాకి అంత అద్భుతంగా కుదిరింది.

–శ్రీలంక, నేపాల్, రాజస్తాన్, బుర్జు, థాయిలాండ్.. మొత్తం ఏసియా అంతా తిరిగేశాం.

**యాక్షన్ బ్లాక్స్ గురించి ?**

–ఇందులో ఆరేడు యాక్షన్ సీక్వెన్స్ లు వుంటాయి. ఇందులో ఫాస్ట్ యాక్షన్ ని ట్రై చేశాం.
– తేజ ఈ సినిమా కోసం థాయిలాండ్ లో ప్రత్యేకం శిక్షణ తీసుకున్నారు. చాలా హార్డ్ వర్క్ చేశారు.

**తేజకి హనుమాన్ తర్వాత ఈ సినిమా వస్తుంది కదా.. ఒత్తిడికి లోనయ్యరా?**

–లేదండి. రెండు కథలు వేరు. మిరాయ్ ని ఎంత అద్భుతంగా తీయాలనేది అలోచించాను.

**మంచు మనోజ్ గారిని తీసుకోవడానికి కారణం?**

–పాజిటివ్ సైడ్ ఉంటూ నేచురల్ అగ్రేషన్ ఉన్న ఒక యాక్టర్ కావాలి. మనోజ్ గారు కరెక్ట్ గా ఈ క్యారెక్టర్ కి ఫిట్ అవుతారు. మనోజ్ గారికి మార్షల్ ఆర్ట్స్ లో కూడా అనుభవం వుంది. అది మాకు హెల్ప్ అయ్యింది.

**శ్రియా గారిని ఎంపిక చేయడానికి కారణం ?**

–వనరబుల్ గా ఉంటూ అదే సమయంలో స్ట్రెంత్ గా కూడా కనిపించే ఒక పాత్ర కావాలి. ఆలాంటి పాత్రకి శ్రీయా గారు పర్ఫెక్ట్ గా ఫిట్ అవుతారనిపించి చేశాం. తల్లి కొడుకుల ఎమోషన్ ఈ సినిమాకి చాలా కీలకం. శ్రియాగారు అద్భుతంగా చేశారు.

**వీఎఫ్ఎక్స్ గురించి ?**

మా నిర్మాణ సంస్థ పీపుల్ మీడియానే వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా చేయడంతో మాకు చాలా హెల్ప్ అయ్యింది. ఈ సినిమా కావాల్సినంత సమయం, మనీ.. రెండూ ఖర్చు చేశాం. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది.

–బడ్జెట్ మేము అనుకున్న దానికంటే కొంచెం క్రాస్ అయ్యింది. నిర్మాత విశ్వప్రసాద్ గారు మా విజన్ పూర్తిగా సపోర్ట్ ఇచ్చారు. ఆయన పాషన్ తోనే సినిమా ఇంత గ్రాండ్ గా వచ్చింది. ఫస్ట్ కాపీ చూసి ఆయన చాలా హ్యాపీగా ఫీలయ్యారు.



**ఇందులో జటాయువు పాత్ర వుంటుందా?**

– అజటాయు బ్రదర్ సంపాతి పాత్రని స్పూర్తిగా తీసుకొని ఒక సీక్వెన్స్ చేశాం, అది చాలా సర్ ప్రైజ్ గా వుంటుంది. దీనికోసం యానిమేట్రానిక్ టెక్నాలజీ ఉపయోగించాం.

**సినిమా అవుట్ పుట్ చూసుకున్నాక ఎలా అనిపించింది?**

– మేము అనుకున్న దానికంటే బెటర్ గా వచ్చిందని ఫీలింగ్ కలిగింది. ఇందులో ఒక ట్రైన్ సీక్వెన్స్ ఉంటుంది. అది పేపర్ మీద చూసుకున్నప్పుడు నిజంగా ఎలా అవుతుందా అనిపించింది. శ్రీలంకలో షూట్ చేసాము. చాలా అద్భుతంగా వచ్చింది, ఆడియన్స్ అందరూ సర్ప్రైజ్ అవుతారు. ప్రతి సీక్వెన్స్ కూడా మేము అనుకున్న దాని కంటే చాలా బెటర్ గా వచ్చింది. ఈ సినిమాని యూనివర్స్ ముందుకు తీసుకెళ్ళింది. అందుకే ట్రైలర్లో 'ది పవర్ ఆఫ్ బ్రహ్మాండ' అని పెట్టాం.

**క్యారెక్టర్ లుక్స్ డిజైన్ చేయడానికి ఎంత కాలం పట్టింది ?**

–దాదాపు తొమ్మిది నెలలు పట్టింది. ఈ ప్రిపరేషన్ సినిమాకి చాలా హెల్ప్ అయ్యింది.
–ఈ సినిమాలో చాలెజింగ్ పార్ట్.. డ్రామా, ట్రీట్మెంట్ ని క్రాక్ చేయడం. దీనికి చాలా సమయం పట్టింది.

**మ్యూజిక్ గురించి ?**

మ్యూజిక్ కథని ఎలివేట్ చేసింది. మంచి హై క్రియేట్ చేసేలా మ్యూజిక్ చేశారు.

**జయరాం, జగపతి బాబు పాత్రల గురించి?**

–జయరాం గారు అగస్త్య ముని పాత్రలో కనిపిస్తారు. జగపతి బాబు గారు తాంత్రిక గురువు పాత్రలో కనిపిస్తారు. ఈ రెండు పాత్రలు కీలకంగా వుంటాయి.

**మిరాయ్ కి సీక్వెల్ చేసే ఆలోచన ఉందా ?**

–సీక్వెల్ చేసే పొటెన్షియల్ మిరాయ్ కథకి వుంది. ఈ సినిమాకి వచ్చే రిజల్ట్ ని బట్టి అలోచించాలి.

---

## సైమా 2025 లో రెండు అవార్డులతో సత్తాచాటిన 'కమిటీ కుర్రోళ్లు'..

### బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్ గా నిహారిక కొణిదెల

పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్



బ్యానర్లపై పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. నటిగా, నిర్మాతగా నిహారిక కొణిదెల ఈ చిత్రంతో అవార్డులు, రివార్డులు అందుకుంటూనే ఉన్నారు. థియేటర్లో కమర్షియల్‌గా మంచి విజయాన్ని సాధించింది. రూ.9 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ థియేట్రికల్‌గా రూ.18.5 కోట్లు వసూళ్లను రాబడితే, నాన్ థియేట్రికల్‌గా రూ.6 కోట్లు బిజినెస్ జరిగింది. మొత్తంగా సినిమా రూ.24.5 కోట్ల వసూళ్లను సాధించిన ఈ చిత్రం ఇప్పుడు అనేక వేదికలపై అవార్డుల్ని కొల్లగొట్టేస్తోంది. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 'కమిటీ కుర్రోళ్లు' మూవీకి మంచి గుర్తింపు లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో 'కమిటీ కుర్రోళ్లు' సత్తా చాటుకుంది. 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా, దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి దర్శకుడిగా అవార్డులు సాధించిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా గామా అవార్డుల్లోనూ 'కమిటీ కుర్రోళ్లు' సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ డైరెక్టర్‌గా యదు వంశీకి గామా అవార్డులు వచ్చాయి.

ఇక ఇప్పుడు సైమా 2025 వేడుకల్లోనూ 'కమిటీ కుర్రోళ్లు' సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ యాక్టర్ గా సందీప్ సరోజ్ కి సైమా అవార్డు వచ్చింది. దీంతో ఈ చిత్రం మరోసారి వార్తల్లో నిలిచింది. నిర్మాతగా తొలి ఫీచర్ ఫిల్మ్‌తోనే నిహారిక టాలీవుడ్‌లో ఓ హిస్టరీని క్రియేట్ చేసినట్టు అయింది. ఈ మూవీకి యదు వంశీ డైరెక్టర్‌గా, ఎదురురోలు రాజు సినిమాటోగ్రఫర్‌గా, అనుదీప్ దేవ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ సినిమాకు మన్యం రమేష్ ప్రొడక్షన్ వ్యవహారాల్ని చూసుకున్నారు. ఈ చిత్రం ఆగస్టు 9, 2024న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.

---

## సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం " K-ర్యాంప్" సినిమా నుంచి 'ఓనమ్' పండుగ శుభాకాంక్షలతో స్పెషల్ పోస్టర్ విడుదల

### దీపావళి సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త



సినిమా " K-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. 'ఓనమ్' పండుగ సందర్భంగా " K-ర్యాంప్" సినిమా నుంచి విశెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కేరళ నేపథ్యంగా జరిగే కథను " K-ర్యాంప్" మూవీలో సరికొత్తగా చూపించబోతున్నారు. ఓనమ్ పండుగ సెలబ్రేషన్స్ తో సాగే పాటను కూడా ఈ మూవీలో ప్రత్యేకంగా చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ సక్సెస్ ఫుల్ గా జరుగుతున్నాయి. ఈ నెల 9న " K-ర్యాంప్" సినిమా నుంచి మ్యాజికల్ లవ్ మెలోడీ సాంగ్ 'కలలే కలలే' విడుదల చేయబోతున్నారు.

---

## సైమా' 2025 అవార్డ్స్ విజేతలు(తెలుగు): ఉత్తమ చిత్రం 'కల్కి', ఉత్తమ నటుడు అల్లు అర్జున్, ఉత్తమ నటుడు (క్రిటిక్స్) తేజ సజ్జా, ఉత్తమ దర్శకుడు సుకుమార్, ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్) ప్రశాంత్ వర్మ

ప్రతిష్ఠాత్మక సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (SIIMA) 2025 వేడుకలు దుబాయ్‌లో ఘనంగా జరిగాయి. దుబాయ్ ఎగ్జిబిషన్ సెంటర్, ఎక్స్‌పో సిటీలో అంగరంగవైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో తొలిరోజు తెలుగు చిత్రాలకు అవార్డులు అందజేశారు.

ఉత్తమ చిత్రంగా 'కల్కి' ఎంపికైంది.



ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ దర్శకుడిగా సుకుమార్ అవార్డులు అందుకున్నారు. ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్)గా ప్రశాంత్ వర్మ, ఉత్తమ నటుడు (క్రిటిక్స్)గా తేజ సజ్జా అవార్డులు అందుకున్నారు.

'సైమా' 2025 అవార్డ్ విన్నర్స్ (తెలుగు)
ఉత్తమ చిత్రం – కల్కి
ఉత్తమ దర్శకుడు – సుకుమార్
ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్) – ప్రశాంత్ వర్మ
ఉత్తమ నటుడు – అల్లు అర్జున్
ఉత్తమ నటుడు (క్రిటిక్స్) – తేజ సజ్జా
ఉత్తమ నటి – రష్మిక మందన్నా
ఉత్తమ నటి (క్రిటిక్స్) – మీనాక్షి చౌదరి
ఉత్తమ సహాయ నటుడు – అమితాబ్ బచ్చన్
ఉత్తమ సహాయ నటి – అన్నే బెన్
ఉత్తమ సంగీత దర్శకుడు – దేవి శ్రీ ప్రసాద్ (డీఎస్పీ)
ఉత్తమ గీతరచయిత – రామ్ జోగయ్య శాస్త్రి
ఉత్తమ గాయకుడు – శంకర్ బాబు కందుకూరి
ఉత్తమ గాయని – శిల్పా రావు
ఉత్తమ ప్రతినాయకుడు – కమల్ హాసన్
ఉత్తమ పరిచయ నటి – పంకూరి, భాగ్యశ్రీ బోర్స్
ఉత్తమ పరిచయ నటుడు – సందీప్ సరోజ్
ఉత్తమ పరిచయ దర్శకుడు – నంద కిషోర్ యేమని
ఉత్తమ కొత్త నిర్మాత – నిహారిక కొణిదెల
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ – రత్నవేలు
ఉత్తమ హాస్యనటుడు – సత్య

---

## కిష్కింధపురి' లాంటి హారర్ థ్రిల్లర్ ఇప్పటి వరకూ రాలేదు

### చాలా షాక్ ఫాక్టర్స్ వున్నాయి. ఆడియన్స్ ఖచ్చితంగా థ్రిల్ అవుతారు: నిర్మాత సాహు గారపాటి

**బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ కల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సాహు గారపాటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.**

**కిష్కిందపురి కథ ఎప్పుడు విన్నారు?**

–డైరెక్టర్ కౌశిక్ ఈ కథని గత ఏడాది ఫిబ్రవరిలో చెప్పారు. చాలా నచ్చింది. జూలై నుంచి షూటింగు మొదలుపెట్టాము. చాలా ఇంట్రెస్టింగ్ హారర్ బ్యాక్ డ్రాప్ ఉన్న కథ ఇది.

– ఇప్పటివరకు చాలా హారర్ కథలు వచ్చాయి. అయితే ఈ కథ మాత్రం చాలా యూనిక్ గా ఉంటుంది. హారర్ థ్రిల్లర్, హారర్ మిస్టరీ ఈ రెండిటి బ్లెండ్ తో చాలా కొత్త కథ చెప్పా దర్శకుడు. ఒక రేడియో నుంచి వచ్చే వాయిస్ దాని చుట్టూ ఉండే హారర్ ఎలిమెంట్స్ ని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేయడం జరిగింది. ఇప్పటివరకు ఇలాంటి హారర్ థ్రిల్లర్ రాలేదు.

**ఒక నిర్మాతగా మీ కథల ఎంపిక ఎలా ఉంటుంది?**

–ఒక కథ విన్నప్పుడు ఇంట్రెస్ట్ క్రియేట్ చేసి, ఇలాంటి పాయింట్ ఇప్పటివరకు రాలేదనిపిస్తే అలంటి పాయింట్ తో సినిమా చేయాలనే ఆసక్తి కలుగుతుంది. కమర్షియల్, ఫ్యామిలీ కథలకు కాంబినేషన్ చూస్తాం గానీ కిష్కిందపురి లాంటి కథకు మాత్రం అందులో ఉన్న యూనిక్ పాయింట్ ఎమిటనేది చూస్తాము.

**ఈ కథ విన్నప్పుడు ఉన్న ఎక్సైట్మెంట్ సినిమా చూసిన తర్వాత కలిగిందా?**

ఖచ్చితంగా. కథ విన్నప్పుడు ఎంత ఎక్సైట్మెంట్ కలిగిందో సినిమా చూసిన తర్వాత ఎక్సైట్మెంట్ ఇంకా పెరిగింది. ఈ సినిమాకి అందరూ టాప్ టెక్నీషియన్స్ పనిచేశారు. యానిమల్ పుష్ప సినిమాలు చేసిన



టెక్నీషియన్స్ మిక్సింగ్ చేస్తున్నారు. రన్ టైం కూడా చాలా క్రిస్ప్ గా ఉంటుంది. తప్పకుండా ఆడియన్స్ ఎంగేజ్ అవుతారు.

**బెల్లంకొండ సాయి శ్రీనివాస్ గారు ఫస్ట్ టైం హారర్ సినిమా చేస్తున్నారు కదా.. ఎలా అనిపించింది?**

–సాయి గారు ఎప్పటి వరకు కమర్షియల్ మాస్ సినిమాలు చేశారు. ఈ సినిమాలో ఆయన ప్రజెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఈ కథకి ఆయన పూర్తి న్యాయం చేశారు.

–ఇందులో రెండు యాక్షన్ సీక్వెన్స్ లు కూడా వున్నాయి. ఫస్ట్ హాఫ్ కొంత ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. సెకండ్ హాఫ్ నుంచి సీరియస్ హారర్ ఫిల్మ్ గా టర్న్ అవుతుంది.

**ఈ సినిమా కోసం భారీ సెట్ వేసినట్టుగా ఉన్నారు?**

–దాదాపు రెండు కోట్లతో సెట్ వేయడం జరిగింది. సెట్ వెయ్యడానికే నెల రోజులు సమయం పట్టింది.

**ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ గా ముందు అజినిష్ లోకనాథ్ అని అనుకున్నారని విన్నాం?**

–మా డైరెక్టర్ గారు ముందు అజినిష్ తో ట్రావెల్ అయ్యారు. అయితే ఆయన షెడ్యూల్ కుదరక పోవంతో సాంగ్స్ ని చైతన్ భరత్ తో చేయించాం. రీరికార్డింగ్ కోసం ఒకటి రెండు రీల్స్ ఇచ్చాం. తను చేసింది అద్భుతంగా ఉంది. తననే కంటిన్యూ చేసాం.

**మీరు పెద్ద సినిమాలు చిన్న సినిమాలు రెండిటిని బ్యాలెన్స్ చేసి తీయాలని ఆలోచనలో ఉన్నారా?**

–మేము పెద్ద సినిమాలే చేయాలని ఆలోచనలో ఉన్నాం. ఇప్పుడున్న పరిస్థితుల్లో చిన్న సినిమాలు బడ్జెట్లో అవుతాయని తెలిస్తేనే చేయడం ఎవరికైనా మంచిది.

**ఈ సినిమా బిజినెస్ ఎలా జరిగింది?**

–బిజినెస్ విషయంలో మేము చాలా కంఫర్టబుల్ గా ఉన్నాము.

**డైరెక్టర్ కౌశిక్ గురించి?**

–కౌశిక్ చాలా మంచి నేరేటర్. కథని చాలా అద్భుతంగా చెబుతాడు. చాలా మంచి మేకర్. మోడరన్ ఫిల్మ్ మేకింగ్ స్టయిల్ తో సినిమాని తీశారు.

**కిష్కిందపురి టైటిల్ గురించి?**

కిష్కిందపురి అనే ఒక ఊర్లో జరిగే కతిహ ఇది. అలా ఈ సినిమాకి టైటిల్ పెట్టడం జరిగింది.

**అనుపమ గురించి?**

–తనకి ఎప్పటినుంచో ఇలాంటి హారర్ కంటెంట్ చేయాలని ఉండేది. ఈ సినిమాకి ఫస్ట్ ఛాయిస్ తనే. కథ వినగానే ఓకే చెప్పారు. తనకి ఈ సినిమాలో మంచి పెర్ఫామెన్స్ ఓరియంటెడ్ క్యారెక్టర్ దొరికింది. తన క్యారెక్టర్ అద్భుతంగా వుంటుంది.

**భగవంత్ కేసరి సినిమాకి నేషనల్ అవార్డు వచ్చింది కదా.. ఆ సినిమా చేస్తున్నప్పుడు మీరు ఊహించరా?**

–నేషనల్ అవార్డు వస్తుందని అనుకోలేదు గాని అనిల్ ఎప్పుడు కూడా ఆ సినిమా తనకి ప్రత్యేకమైన సినిమా అని చెప్తుండేవాడు. ఒక పెద్ద హీరోతో ఇంత మంచి సందేశాత్మక పాయింట్ తో కమర్షియల్ సినిమా అద్భుతంగా కుదిరిందని అంటుండేవారు. కచ్చితంగా దీనికి చాలా మంచి అప్రిషియేషన్ వస్తుందని తన నమ్మకం. ఆ నమ్మకం నిజమైనందుకు చాలా ఆనందంగా ఉంది.

**కిష్కిందపురి ఆడియన్స్ కి ఎలాంటి ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది?**

–ఈ సినిమా చూసిన ఆడియన్స్ తప్పకుండా మంచి థ్రిల్ ఫీల్ అవుతారు. విజువల్ , మ్యూజికల్ గా చాలా ఎక్సైట్మెంట్ ఉంటుంది. చాలా షాక్ ఫ్యాక్టర్స్, ఆడియన్స్ భయపడే మూమెంట్స్ చాలా వున్నాయి.

–సినిమా అద్భుతంగా వచ్చింది. హాలీవుడ్ సినిమా చూసిన ఫీలింగ్ కలుగుతుంది. టెక్నికల్ గా సినిమా టాప్ నాచ్ ఉంటుంది.

**సెన్సార్ రిపోర్ట్ ఏమిటి?**

–సెన్సార్ ఎలాంటి కట్స్ ఇవ్వలేదు. సీరియస్ హారర్ సినిమాని చాలా ఎంగేజింగ్ గా చేశారు, చాలా బాగుంది అని చెప్పారు

**కార్మికుల సమ్మె ఎఫెక్ట్ సంక్రాంతికి రాబోయే మీ సినిమా మీద పడిందా?**

–15 రోజుల షూటింగ్ ఎఫెక్ట్ అయింది. అయితే ఆర్టిస్టులందరూ ఫుల్ సపోర్ట్ చేస్తున్నారు. కొత్త షెడ్యూల్ మొదలైపోయింది. నవంబర్ 15కి సినిమా షూటింగ్ పూర్తి అయిపోతుంది. సంక్రాంతికి సినిమా వచ్చేస్తుంది.

**కిష్కింధపురి ప్రీమియర్స్ వేయాలని ఆలోచన ఉందా?**

–దానిపై వర్క్ జరుగుతుంది. సోమవారం ఒక నిర్ణయం తీసుకుంటాం

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756